www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -51 శుక్రవారం 5 జూన్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# పాలమూరు ప్రాజెక్టులపై సిఎం సమీక్ష

పలు ప్రాజెక్టులను ఏరియల్ సర్వే చేసిన సిఎం

ప్రాజెక్టుల స్థితిగతులపై అధికారులతో ఆరా



**మహబూబ్‌నగర్,జూన్ 4.(ప్రజావినికిడి):** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమశిలలో ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తృతంగా ఏరియల్ సర్వే నిర్వహించారు. మిగతా 2లో...



## ఏపీ రాజ్యసభ సీట్ల పంపకం పూర్తి..

**టీడీపీకి 3, జనసేనకు 1**

**ఈసారి బీజేపీకి దక్కని రాజ్యసభ అవకాశం**

**సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరిగిన సమావేశంలో తుది నిర్ణయం**

**జూన్ 18న నాలుగు స్థానాలకు జరగనున్న పోలింగ్**

ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రాజ్యసభ స్థానాలకు సంబంధించి అధికార ఎన్డీప కూటమిలో సీట్ల పంపకం ఖరారైంది. కూటమిలోని ప్రధాన పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మూడు స్థానాలను తీసుకోనుండగా, జనసేన పార్టీకి ఒక స్థానాన్ని కేటాయించారు. ఈ సర్దుబాటులో బీజేపీకి ఈసారి అవకాశం లభించలేదు. మిగతా 2లో...

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**రేపు కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళన**

**అదే రోజు భారత్ కు వస్తున్న సీజేపీ వ్యవస్థాపకుడు**

**ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నాకు ఏర్పాట్లు**

**జెన్ జెడ్ యువతరంకదిలిరావాలంటూ పిలుపు -భారీ పోలీసు బందోబస్తు**




**న్యూఢిల్లీజూన్ 4.(ప్రజావినికిడి):** కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) డిమాండ్ చేసింది. నీట్, సీబీఎస్‌ఈ పరీక్షల వివాదాలు, జెఈఈ (అడ్వాన్స్‌డ్) 2026 అభ్యర్థుల డేటా బహిర్గతానికి కేంద్రమే కారణమని ఆరోపిస్తున్న సీజేపీ, రేపు (శనివారం) ఆందోళన చేపట్టనుంది. గురువారం నాడిక్కడ కాన్‌స్టిట్యూషన్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీజేపీ ప్రధాన అధికార ప్రతినిధి సౌరవ్ దాస్, మిగతా 2లో...

## రూ.15లక్షల కోట్ల మాయాజాలం..

**రాజేష్ ఎక్స్‌పోర్ట్స్ స్కాం..**

**రెవెన్యూలో భారీ అక్రమాలు?**

**99 శాతం తప్పుడు ఆదాయమే**

**అవకతవకలపై సెబీ 109 పేజీల నివేదిక**



**ముంబయి :జూన్ 4(ప్రజావినికిడి):** ప్రముఖ బంగారం, ఆభరణాల తయారీ దిగ్గజం రాజేష్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ (ఆర్‌ఈఎల్) భారత కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద రెవెన్యూ కుంభకోణానికి పాల్పడింది. సత్యం కంప్యూటర్స్‌ను మించిన అవకతవకలకు పాల్పడిందని స్పష్టమవుతోంది. ఆర్‌ఈఎల్ ఏకంగా రూ.15.15 లక్షల కోట్ల ఆదాయాన్ని ఎక్కువ చేసి చూపింది. రాజేష్ ఎక్స్‌పోర్ట్స్ రెవెన్యూ మోసాలపై సెబీ విడుదల చేసిన 109 పేజీల నివేదికపై మిగతా 2లో...

## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు..

**ప్రాంతీయ పార్టీలతో కేంద్రం రహస్య సంప్రదింపులు!**

**2029 ఎన్నికల లోపే పూర్తి చేయాలని యోచన**

**న్యూఢిల్లీ,జూన్ 4(ప్రజావినికిడి):** నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మరోసారి తెచ్చే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. 2029 లోక్‌సభ ఎన్నికల కంటే ముందే ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి కసరత్తు చేస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ఇది సున్నితమైన అంశం కావడంతో ఎలాంటి వివాదాలకు తావులేకుండా రాజకీయంగా ఏకాభిప్రాయం సాధించాలని ప్రభుత్వం యత్నిస్తున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి.

ఈ సంప్రదింపుల్లో భాగంగా కేంద్రం ఇప్పటికే తమిళనాడుకు చెందిన డీఎంకేతో పాటు పలు కీలక ప్రాంతీయ పార్టీలతో ప్రాథమిక చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్య 1971 జనాభా లెక్కల ఆధారంగానే చేసి ఉంది. మిగతా 2లో...






## సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి


**మానవ అక్రమ రవాణాను నిరోధించేలా చర్యలు**

**సుప్రీంకోర్టు పలు కీలక ఆదేశాలు**

**న్యూఢిల్లీ,జూన్ 4.(ప్రజావినికిడి):** పిల్లల అక్రమ రవాణా నిరోధానికి సంబంధించిన కేసులో విచారణ చేపడుతున్న సుప్రీంకోర్టు.. సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి సారించింది. ఈ కేసులో అమికస్ క్యూరీగా వ్యవహరిస్తున్న సీనియర్ అడ్వకేట్ అపర్ణా భట్ చేసిన సూచనలను పరిశీలించింది. మానవ అక్రమ రవాణాను మిగతా 2లో...

## తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షం

**కరీంనగర్,జనగామ, ములుగు జిల్లాలో మోస్తరు వానలు**



**హైదరాబాద్‌జూన్ 4(ప్రజావినికిడి):** తెలంగాణలోని పలు జిల్లాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పుర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. కరీంనగర్ జిల్లా కేంద్రంతో పాటు హుజూరాబాద్‌లో ఓ మోస్తరు వర్షం కురిసింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో గాలి దుమారం, ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం పడింది. ములుగు జిల్లా మల్లంపల్లి, వెంకటాపూర్, ములుగు మండలంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. కరీంనగర్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. కాలనీలకు కాలనీలు నీట మునిగిన పరిస్థితి ఉంది. సుభాష్ నగర్, ఆదర్శనగర్ కాలనీలు జలమయం కావడంతో ఇళ్లలోకి వరద నీరు చేరింది. మిగతా 2లో...

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

**ఉద్యమకారుల సంఘాలను కలిసి వివరాలు సేకరిస్తాం**

**అఖిలపక్ష భేటీలో కమిటీ చైర్మన్ కేశవరావు**




**హైదరాబాద్,జూన్ 4.((ప్రజావినికిడి):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తామని అన్నారు. మిగతా 2లో...

## పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారా?

**మీటింగ్‌కు అనుమతి ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి**

**ఇంకా సెంటిమెంట్ రాజకీయాలతో మోసం చేస్తే ఊరుకోరు**

**బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు**



# కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

అధికార ప్రతినిధులు విజయేత దహియా, అశుతోష్ రాంకా మాట్లాడుతూ తమ ఆందోళన హింసాత్మకంగా మారవచ్చనే ఊహాగానా లను తోసిపుచ్చారు. శాంతియుత నిరసన చేపట్టేందుకు నిబద్ధతతో ఉన్నామని పునరుద్ఘాటించారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం, ప్రతిపక్షాలు రెండింటితోనూ చర్చలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. “హింస చెలరేగుతుందని వదంతులు వ్యాపిస్తున్నాయి. సీజేపీ శాంతిభద్రతలకు అనుగుణంగా శాంతియుత, ప్రజాస్వామ్యయుత నిరసనలకు పిలుపునిస్తోంది.హింసకు తావులేదు” అని ఆయన అన్నారు. ఫలితాల పోర్టల్‌లో క్లౌడ్ స్టోరేజ్ కాన్ఫిగరేషన్ సమస్య కారణంగా జేఈఈ (అడ్వాన్స్‌డ్) 2026 అభ్యర్థుల డేటా బహిర్గతమైందన్న వార్తలు, దేశ విద్యా వ్యవస్థను, డిజిటల్ మౌలిక సదుపా యాలను ఎంత “అసమర్థ” వ్యక్తులు నడుపుతున్నారో చూపిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల డేటా భద్రత, పరీక్షా విధానాలను ప్రభుత్వం నిర్వహించే తీరుపై కొత్త ఆందోళనలను రేకెత్తించిందని అన్నారు. అభ్యర్థుల సమాచారం బహిర్గతం కావడం సైబర్ సెక్యూరిటీ భద్రతల దుస్థితిని ప్రతిబింబిస్తోందని అన్నారు. “దాదాపు రెండు లక్షల మంది విద్యార్థుల పేర్లు, ఫోన్ నంబర్లు, చిత్రాలు బహిర్గతమయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా అగ్రశ్రేణి టెక్నాలజీ కంపెనీలకు నాయకత్వం వహిస్తున్న టెక్ నిపుణులను అందించిన దేశంలో, విద్యాశాఖ మంత్రి, ప్రభుత్వం కనీస వ్యవస్థలను కూడా సురక్షితంగా నడపలేనంత అసమర్థంగా ఉన్నాయి” అని రాంకా అన్నారు.విద్యా రంగంలో జవాబుదారీతనాన్ని నిర్ధారించడంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విఫలమయ్యారని, ఆయనను తక్షణమే పదవి నుంచి తొలగించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు. “విద్యాశాఖ మంత్రి పూర్తిగా అసమర్థుడు. ఆయన విద్యా వ్యవస్థను నాశనం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే తొలగించాలని మేము ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఇది మన విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విషయం, దీనివల్ల చాలా నష్టం వాటిల్లుతుంది” అని ఆయన అన్నారు. ప్రభుత్వ సంస్థలకు శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక నైపుణ్యం ఉన్న వ్యక్తులు అవసరమని కూడా అన్నారు. “ఆ డేటా రీడ్-ఓన్లీ అని ఐఐటీ రూర్కీ చెప్పింది. ఇదేమైనా జోకా? దాన్ని చదవొచ్చు కానీ ఎడిట్ చేయలేమని చెబుతున్నారా? ఒక సాధారణ ఐఐటి పోర్టల్‌ను కూడా సురక్షితంగా నడపలేరు. 16, 17, 18 ఏండ్ల కుర్రాళ్లు లోపాలను కనుగొని సీఈఆర్టీకు తెలియజేస్తున్నారు. ఇది వ్యవస్థను నడుపుతున్న వారి సామర్థ్య స్థాయిని చూపిస్తుంది” అని ఆయన అన్నారు. ప్రభుత్వ పర్యవేక్షణలో జరిగిన అన్ని డేటా బహిర్గత ఘటనలు, సైబర్ సెక్యూరిటీ లోపాల వివరాలను వెల్లడించాలని రాంకా డిమాండ్ చేశారు. “ఈ దేశ డేటా ఎక్కడెక్కడ చేరిందో, దానికి ఎవరెవరికి యాక్సెస్ ఉందో మేము తెలుసుకోవాల నుకుంటున్నాము. ఇటువంటి ఉల్లంఘనలన్నింటి వివరాలను, ముఖ్యంగా జాతీయ భద్రతపై ప్రభావం చూపే వాటిని బహిరంగపరచాలి” అని ఆయన అన్నారు.

**రేపు ఢిల్లీకి సీజేపీ వ్యవస్థాపకుడు**

అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే జూన్ 6న ఢిల్లీకి చేరుకుని, జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు అనుమతి కోరనున్నారని అన్నారు. ప్రతిపాదిత ఈ ప్రదర్శనలో పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా పాల్గొంటారని తెలిపారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నిరసనకారులు రాజకీయ బ్యానర్లు లేకుండా ఈ ఉద్యమంలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉద్యమం ఇతివృత్తం యువతకు సంబంధించినదని ఆయన అన్నారు. “ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడమే మా ఏకైక డిమాండ్” అని దాస్ అన్నారు. సీజేపీ జవాబుదారీతనం కోరుతున్న యువ రాజకీయ ఉద్యమమని ఆయన నొక్కి చెప్పారు. నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈ ఆన్-స్క్రీన్ మార్కింగ్ అవకతవకలు, ఇతర సంబంధిత సమస్యలకు ప్రధానే కారణమని అన్నారు.

# రూ.15లక్షల కోట్ల మాయాజాలం..

**మొదటిపేజీ తరువాయి**

భారత కార్పొరేట్ రంగంలో తీవ్ర చర్చకు దారి తీసింది. 2020-21 నుండి 2024-25 ఆర్థిక సంవత్సరాల మధ్య కంపెనీ తన ఏకీకృత ఆదాయాన్ని ఏకంగా రూ.15.15 లక్షల కోట్లు ఎక్కువగా చూపించిందని సెబీ ప్రాథమిక విచారణలో తేల్చింది. కంపెనీ పుస్తకాల్లో నమోదైన మొత్తం గ్రూప్ ఆదాయంలో ఇది దాదాపు 97 శాతం నుంచి 99 శాతం వరకు అధిక రెవెన్యూ ఉండటం గమనార్హం. సత్యం కంప్యూటర్స్ కుంభకోణం తర్వాత.. ఇంత భారీ స్థాయిలో రెవెన్యూను తప్పుగా చూపించడం భారత కార్పొరేట్ చరిత్రలోనే అత్యంత అసాధారణమైన ఘటనాగా ఆర్థిక విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

**స్విస్ అనుబంధ సంస్థతో మాయాజాలం**

ఈ ఆదాయాల వ్యత్యాసాల వెనుక ప్రధానంగా ఆర్‌ఈఎల్ కంపెనీకి చెందిన విదేశీ అనుబంధ సంస్థల పాత్ర ఉన్నట్లు సెబీ గుర్తించింది. ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ రిఫైనరీ అయిన స్విట్జర్లాండ్‌కు చెందిన వాల్కాంబిని రాజేష్ ఎక్స్‌పోర్ట్స్ 2015లో కొనుగోలు చేసింది. అయితే.. ఈ స్విస్ సబ్సీడరీ స్వతంత్ర ఆడిట్ నివేదికల్లోని వార్షిక ఆదాయానికి, రాజేష్ ఎక్స్‌పోర్ట్స్ గ్రూప్ లెక్కల్లో చూపించిన ఆదాయానికి మధ్య ఏమాత్రం పొంతన లేదని సెబీ స్పష్టం చేసింది. వందల కోట్ల ఆదాయాన్ని లక్షల కోట్లుగా ఎలా మార్చారనే దానికి.. కస్టమర్ల వివరాలు లేదా ఇన్‌వాయిస్‌ల వంటి ఎలాంటి బలమైన ఆధారాలను కంపెనీ సమర్పించలేకపోయింది.

**వ్యక్తిగత ట్రేడింగ్‌లు.. నిధుల మళ్ళింపు**

ఆదాయాన్ని పెంచి చూపడమే కాకుండా కంపెనీలో తీవ్రమైన కార్పొరేట్ గవర్నెన్స్ లోపాలు, నిధుల మళ్లింపు జరిగినట్లు సెబీ గుర్తించింది. కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) రాజేష్ మెహతా తన వ్యక్తిగత ఖాతాల ద్వారా దాదాపు రూ.11,487 కోట్ల విక్రయాలు, రూ.11,488 కోట్ల కొనుగోళ్లతో కూడిన డెరివేటివ్ లావాదేవీలను నిర్వహించారు. ఈ భారీ లావాదేవీలను నిబంధనలకు విరుద్ధంగా కంపెనీ బుక్‌లలో బిజినెస్ ట్రేడింగ్‌గా చూపించారు. అలాగే బోర్డు లేదా ఆడిట్ కమిటీ ముందస్తు అనుమతులు లేకుండానే కంపెనీ నిధులను ప్రమోటర్ల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల ద్వారా మళ్లించినట్లు తెలుస్తోంది.

**ఒక మెయిల్‌లో వెలుగులోకి..**

రాజేష్ ఎక్స్‌పోర్ట్స్ ఆర్థిక అక్రమాల వెనుక ఉన్న అసలు రహస్యాలు ఒక సాధారణ ఇన్వెస్టర్ పంపిన ఈ మెయిల్‌తోనే వెలుగులోకి వచ్చాయి. 2025 మార్చి 11న సెబీ ఇన్‌బాక్స్‌కు ఒక సాధారణ వాటాదారు పంపిన ఫిర్యాదులో.. కంపెనీ ఖాతాల్లో కస్టమర్ల నుంచి రావాల్సిన బకాయిలు ఏళ్ల తరబడి ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయనే సాంకేతిక అంశాన్ని లేవనెత్తారు. దీనిపై స్పందించిన సెబీ అక్టోబర్ 2024న దర్యాప్తు అధికారిని, డిసెంబర్ 2024న బిడిఓ ఇండియాను ఫోరెన్సిక్ ఆడిటర్‌గా నియమించింది. ఆడిట్ సంస్థకు కంపెనీ యాజమాన్యం తమ ప్రధాన ఇఆర్‌పి సిస్టమ్స్ పరిశీలించడానికి అనుమతించకపోవడంతో పాటు.. రూ.7,000 కోట్లకు పైగా శాంపిల్ లావాదేవీలలో కేవలం చిన్న మొత్తానికి మాత్రమే ఆధారాలు చూపడంతో సెబీ రంగంలోకి దిగింది. 2025 అంతటా వరుస సమన్లు జారీ చేసిన సెబీ తాజాగా బుధవారం తన రిపోర్ట్‌ను బయటపెట్టింది. విచారణకు సహకరించని యాజమాన్యం. సంస్థపై వచ్చిన ఆరోపణలపై విచారిం చడానికి రాజేష్ ఎక్స్‌పోర్ట్స్ సహకరించలేదు. యాజమాన్యం ప్రధాన ఇఆర్‌పి అకౌంటింగ్ సిస్టమ్స్‌ను పరిశీలిం చడానికి ఆడిటర్లను అనుమతించలేదని, కీలక పత్రాలను దాచిపెట్టి విచారణకు ఏమాత్రం సహకరించలేదని సెబీ స్పష్టం చేసింది. కీలక ఆర్థిక పత్రాలను దాచిపెట్టి దర్యాప్తును ఉద్దేశపూర్వకంగా అడ్డుకుందని సెబీ తన నివేదికలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

**మార్కెట్‌లో ప్రకంపనలు**

ఈ తీవ్రమైన ఆర్థిక అవకతవకల నేపథ్యంలో సెబీ తక్షణ చర్యలు చేపట్టింది. కంపెనీ ప్రమోటర్ రాజేష్ మెహతా షేర్ మార్కెట్‌లో ట్రేడింగ్ చేయకుండా నిషేధం విధించింది. అలాగే కంపెనీపై కొత్తగా సమగ్ర ఫోరెన్సిక్ ఆడిట్‌కు ఆదేశించింది. ఈ వార్త వెలువడిన వెంటనే స్టాక్ మార్కెట్‌లో రాజేష్ ఎక్స్‌పోర్ట్స్ షేర్లు భారీగా పతనమై 5 శాతం లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. మార్కెట్లో హాట్‌టాపిక్‌గా మారి ప్రకంపనలు సృష్టించింది. మరోవైపు ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్‌ఐసీకి ఈ కంపెనీలో 10.8 శాతం వాటా ఉండటంతో ఇన్వెస్టర్లలో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రభుత్వ నిధులు, సాధారణ ఇన్వెస్టర్ల పెట్టుబడుల భద్రతపై మార్కెట్ వర్గాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవు తోంది. మరోవైపు ఈ ఆరోపణలను రాజేష్ మెహతా తోసిపుచ్చుతూ తాము త్వరలోనే చట్టపరంగా వివరణ ఇస్తామని పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడారా?

**హైదరాబాద్‌జూన్ 4.(ప్రజావినికిడి):**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా ఎప్పుడు మాట్లాడలేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. ఆయన మీటింగ్‌కి అనుమతి ఇస్తే ఏమవుతుందని రాంచందర్ రావు ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లో రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సెంటిమెంట్‌ని మరోసారి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎంని ఎందుకు దగ్గరకు తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సెంటిమెంట్ పేరుతో మళ్లీ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాంచందర్ రావు ఆగ్రహించారు. తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడిన వారితో చేతులు కలిపింది ఎవరో..? బీఆర్ఎస్ నేతలు చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని శక్తులతో అధికార రాజకీయాలు చేసింది ఎవరు..? అని నిలదీశారు. తెలంగాణను తిట్టిన వారిని, ఉద్యమకారులను అవమానించిన వారిని బీఆర్ఎస్‌లో చేర్చి పదవులు ఇచ్చింది ఎవరు..? అని ప్రశ్నించారు. తెలంగాణ పేరుతో రాజకీయాలు చేసే ముందు మీ రాజకీయ చరిత్రను ఒకసారి ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. తెలంగాణ




ఆత్మగౌరవం మీద ప్రేమ ఉంటే డ్రామాలు కాదని... నిజాలు మాట్లాడాలని సవాల్ విసిరారు. ప్రజలు ఇప్పుడు భావోద్వేగాలకు కాదని, మీ గతానికి కూడా లెక్క అడిగే స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్.. జనసేన సభ కోసం అనుమతి అడిగారని... ఇచ్చి ఉంటే కథ అక్కడే ముగిసేదని.. సభకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో కాంగ్రెస్ సర్కార్ చెప్పాలని రాంచందర్ రావు ప్రశ్నించారు. ఈ సమావేశం పెట్టుకోవడం ప్రతి ఒక్కరి ప్రజాస్వామ్య హక్కు అని చెప్పారు. దాన్ని అడ్డుకోవడమే ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. పవన్ కళ్యాణ్ అంశాన్ని బీజేపీ మీద రుద్దే ప్రయత్నం చేయడం రాజకీయ దివాళాకోరుతనమని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిస్తేనే కొందరి గుండెల్లో రైళు పరిగెడుతున్నాయని అన్నారు. తెలంగాణను వ్యతిరేకించిన వారికి కేసీఆర్ హయాంలో మంత్రి పదవులు ఇచ్చారని రాంచందర్ రావు ఆగ్రహించారు. ఏపీలో బీఆర్ఎస్ ఆఫీస్ పెట్టలేదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ నిధులను పంజాబ్‌లో కేసీఆర్ పంచలేదా..? అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలేని పరిస్థితిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. బీజేపీ సపోర్ట్ చేయడంతోనే తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు. ఆనాడు పార్లమెంటులో తమ పార్టీ మద్దతు ప్రకటించిందని అన్నారు. సుష్మా స్వరాజ్ బేషరతుగా మద్దతు ఇస్తేనే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఇస్తానని చెప్పిన జాబ్ క్యాలెండర్ ఏమైంది..? అని రాంచందర్ రావు ప్రశ్నించారు. 12 ఏళ్ల నుంచి నీళ్ల మీద ఒక పాలసీ కూడా ఎందుకు తేలేదని నిలదీశారు. తెలంగాణకు రావాల్సిన నీళ్ల వాటా కంటే తక్కువ వాటాను కేసీఆర్ ఒప్పుకున్నారని ప్రస్తావించారు. రాష్ట్రానికి రావాల్సిన కృష్ణా జలాలను డీకే శివకుమార్‌కి.. రేవంత్‌రెడ్డి బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను అప్పుల్లోకి నెట్టారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ సూపర్ హీరో అని రాంచందర్ రావు అభివర్ణించారు.

# కేరళను తాకిని నైరుతి రుతుపవనం

**తిరువనంతపురం,జూన్ 4.(ప్రజావినికిడి):**

ఇంతకాలం మండుటెండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఉపశమనం కలిగించేలా చల్లని కబురు వచ్చేసింది. కేరళకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. దాంతో కేరళ తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక అక్కడ ఇనుంచి తమిళనాడు, కర్నాటక,ఆంధ్రాలకు విస్తరిస్తాయి. మరో వారంలోపే ఈ రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి నైరుతి రుతుపవనాలు కొంత ఆలస్యంగా వచ్చాయి. వాస్తవానికి మే 26వ తేదీననే నైరుతి రుతపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ముందుగా అంచనా వేసింది. కానీ, ఎల్‌నినో ప్రభావంతో ఆ



అంచనాలు తలకిందుల య్యాయి. కాగా రుతుపవనాల ప్రభావంతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలప్పుళ, కొట్టాయం, ఎర్నాకుళం జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో అటు తమిళనాడులోని 15 జిల్లాల్లోనూ రానున్న కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరిక జారీచేసింది. ఇదిలావుంటే.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది నైరుతి రుతుపవన కాలంలో (జూన్-సెప్టెంబర్) సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. దీర్ఘకాల సగటుతో పోలిస్తే 90శాతం వర్షమే ఈ సీజన్‌లో కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నది. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఎల్‌నినో పరిస్థితులు ఆవిర్భవిస్తున్నాయని, జూన్‌లో ఇవి బలహీనంగా ఉన్నా సెప్టెంబర్‌లో మాత్రం బలంగా ఉండే అవకాశం ఉందని తెలిపింది.

# ఏపీ రాజ్యసభ సీట్ల పంపకం పూర్తి..

**మొదటిపేజీ తరువాయి**

ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ పాల్గొన్నారు. ఈ భేటీలో మిత్రపక్ష నేతలతో చర్చించిన అనంతరం, సీట్ల కేటాయింపు నిర్ణయాన్ని సీఎం స్వయంగా వెల్లడించారు. మూడు పార్టీల నేతల ఏకాభిప్రాయంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. త్వరలోనే రాజ్యసభ అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో ఉన్న సంఖ్యా బలం ఆధారంగానే ఈ కేటాయింపులు జరిపినట్లు స్పష్టమవుతోంది. అసెంబ్లీలో టీడీపీకి భారీ మెజారిటీ ఉండగా, జనసేనకు 21 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం జూన్ 18న నాలుగు రాజ్యసభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం వైసీపీకి చెందిన మూడు, టీడీపీకి చెందిన ఒక స్థానం ఖాళీ అవుతున్నాయి. అసెంబ్లీలో ఎన్డీఏ కూటమికి ఉన్న పూర్తి ఆధిక్యతతో ఈ నాలుగు స్థానాలనూ గెలుచుకోవడం లాంఛనప్రాయమే.కాగా, నేటి ఎన్డీయే సమావేశంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు మూడు ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా జూన్ 9న తిరుపతిలో ‘సంక్షేమం‘, 12న అమరావతిలో ‘సుపరిపాలన‘, 15న విశాఖపట్నంలో ‘అభివృద్ధి‘ అనే అంశాలపై సభలు జరపాలని చంద్రబాబు సూచించారు.

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు..

**మొదటిపేజీ తరువాయి**

ఆ గడువు ముగియనుండటంతో కొత్తగా పునర్విభజన చేపడితే జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరిగి, జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా నష్టపోతాయనే తీవ్ర ఆందోళనలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అందరికీ ఆమోదయోగ్యమైన ఫార్ములాను రూపొందించేందుకు కేంద్రం యత్నిస్తోందని సమాచారంనిజానికి ఇటీవలే కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన బిల్లును పార్లమెంటు ముందుకు తీసుకువచ్చింది. అయితే ఆ సమయంలో ప్రాంతీయ పార్టీల నుంచి, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఫలితంగా ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై పార్లమెంటులో వ్యతిరేకంగా ఓటు వేయడంతో బిల్లు వీగిపోయింది. దీన్ని దృష్టిలో పెట్టుకునే.. ఈసారి బిల్లును నేరుగా సభలో పెట్టకుండా, ముందుగానే విస్తృత అవగాహన కుదిరిన తర్వాతే తదుపరి అడుగు వేయాలని కేంద్రం భావిస్తోందని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది.

# సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి

**మొదటిపేజీ తరువాయి**

నిరోధించేలా సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల కోసం ప్రత్యేక మార్గదర్శకాలు (ఎస్ఓపీ) లేవని ఆమె ఈ సందర్భంగా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సరోగసీ, ఐవీఎఫ్ క్లినిక్స్ నియంత్రణ కోసం తీసుకొచ్చిన ఏఆర్‌టీ చట్టంలో అనేక నిబంధనలు ఉన్నప్పటికీ, చిన్నారుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక ప్రోటోకాల్ లేదని అపర్ణా భట్ పేర్కొన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలు ప్రధానంగా వైద్య ప్రమాణాలు, మౌలిక వసతులకే పరిమితమయ్యాయని వివరించారు. ఈ నేపథ్యంలో నిబంధనలను మరింత కట్టుదిట్టం చేసేందుకు రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ సూచనలతో సమగ్ర విధానాన్ని రూపొందించాలని ప్రతిపాదించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలియజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు 19కి వాయిదా వేసింది.

# పాలమూరు ప్రాజెక్టులపై సిఎం రేవంత్ సమీక్ష

**మొదటిపేజీ తరువాయి**

ముఖ్యంగా కోయిల్ సాగర్ ప్రాజెక్టు, కృష్ణా-భీమా నదులపై ప్రతిపాదించిన నూతన బ్యారేజీల స్థలాలు, , జూరాల ప్రాజెక్టు డ్యామ్‌ను సీఎం రేవంత్ రెడ్డి వీక్షించారు. ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులు, నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి తన సొంత నియోజకవర్గ పరిధిలోని కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ పథకంలో అత్యంత కీలకమైన కాట్రేవుపల్లి పంప్ హౌస్ వద్ద జరుగుతున్న పనుల నిర్మాణ శైలిని, పురోగతిని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వీక్షించారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించడంలో ఈ ప్రాజెక్టు ఎంతో కీలకం కానుండటంతో దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడారు. పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనులన్నింటినీ యుద్ధప్రతిపాదికన వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రుల బృందం కూడా ప్రాజెక్టుల వారీగా ఉన్న అడ్డంకులను తొలగించి, పనులను త్వరగా ముగించాలని అధికారులకు సూచించింది.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

**మొదటిపేజీ తరువాయి**

అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు. ఈ అఖిల పక్షం సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులతో, ఉద్యమకారుల సంఘాలతో అనుబంధం ఉన్న వారిని మళ్లీ కలుస్తామని కె.కేశవరావు తెలిపారు. ఉద్యమకారులందరిని పిలిచి మాట్లాడుతామన్నారు. తెలంగాణ తొలి దశతోపాటు మలి దశ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఉద్యమకారులందరితోనూ మాట్లాడతామన్నారు. నష్టపోయిన అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కమిటీ.. అఖిలపక్ష పార్టీల నుంచి ఇద్దరి చొప్పున పిలిచామని పేర్కొన్నారు. పార్టీలు మాత్రమే కాకుండా ఉద్యోగ, విద్యార్థి, జర్నలిస్ట్, న్యాయవాదులు అందరినీ పిలిచి మాట్లాడతామని వివరించారు. కవులు, కళాకారులు తెలంగాణ సాధన కోసం పని చేసిన అందరిని గుర్తిస్తామన్నారు. ఈ ప్రక్రియ అమరవీరుల ద్వీపంలో ప్రారంభమవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలని, వారిని గుర్తించాలని, అలాగే అందరి నుంచి సూచనలు స్వీకరించాలని నిర్ణయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో విజ్ఞప్తులు స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.ఉద్యమ సమయంలో తన జీవితంలో యవ్వనం పోయిందని.. మమ్మల్ని ఆదుకోవాలని ఉద్యమకారులు కోరుతున్నారని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. అందుకోసం ఉద్యమకారుల జేఏసీలు ఉన్నాయని.. వారిందరినీ కలుస్తామన్నారు. అలాగే అన్ని యూనివర్సిటీల జేఏసీలు ఉన్నాయని.. వారితో కూడా సమావేశమవుతామని ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు. ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి జేఏసీ, యూనివర్సిటీ జేఏసీలను సంప్రదిస్తామని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వెల్లడించారు. అందరి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని చెప్పారు. స్టేక్ హోల్డర్స్‌ను పిలిచి మాట్లాడతామన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని ఉద్యమకారులను గుర్తిస్తామని పేర్కొన్నారు.

-----

# తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షం

**మొదటిపేజీ తరువాయి**

స్థానిక కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ సహాయక చర్యలు చేపట్టారు. ప్రా÷-లకెయినర్ల సహాయంతో డ్రైనేజీలు క్లీన్ చేయించి వరద నీరు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. కరీంనగర్ నగరంలో కురిసిన భారీ వర్షానికి కట్టరాంపూర్ నాగన్న చౌరస్తా దగ్గర ఓ ఇంటి ప్రహరీ కూలింది. గోడతో పాటు పక్కనే ఉన్న భారీ వృక్షం కూడా నేలకొరిగింది. అటుగా నిలిపి ఉన్న కారుపై శిథిలాలు పడటంతో కారు స్వల్పంగా దెబ్బతిన్నది. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. భారీ ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వర్షాలు పడుతున్న క్రమంలో.. పాత గోడలు, భారీ వృక్షాల దగ్గర జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. భారీ వర్షానికి పక్కనే ఉన్న డ్రైనేజీ పొంగి కరీంనగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయ ప్రాంగణం అంతా జలమయమైంది. కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్?లో పిడుగు పడింది. మొబైల్?తో వర్షాన్ని రికార్డ్ చేస్తుండగా స్థానికుడు పిడుగుపాటుతో ఉలిక్కిపడ్డాడు.

------------------

## రోడ్డు కోసం గ్రామ పంచాయతీలో తీర్మానం




**వాజేడు,జూన్ 5,(ప్రజావినికిడి):**99 రోజుల పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చింతూరు గ్రామ పంచాయతీలో, జరిగిన గ్రామ సభలో,ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్మవరం, చెరుకూరు,అర్ &బి,రోడ్డు నిర్మాణానికి గ్రామ సభలో ఆమోదం జరిగింది అలాగే గుడుంబా నియంత్రణ పై యువకులు,పెద్దలు ప్రజా పోరాట సమితి సభ్యుడు తోట రవి ఆధ్వర్యంలో గ్రామ సభలో గుడుంబా రహిత పంచాయతీగా తీర్చి దిదాలని గ్రామ సభ తీర్మానం చేయాలనీ, సర్పంచ్,పోలీస్ శాఖ,తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో ప్రజా పోరాట సమితి అధ్యక్షుడు ముత్తేబోయిన మహేందర్,దన్నూరి హరీష్ నూకల రవికుమార్ పెద్ది తాతారావు పేట సమ్మలు గుగ్గిళ్ళ భూషణం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ సమ్మర్ కోచింగ్ క్యాంప్2026 ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న

### మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.. మొద్దు లచ్చి రెడ్డి..



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** గురువారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ చత్రపతి శివాజీ గ్రౌండ్స్‌లో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్2026 ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఎంఎం సి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహాతో ఐఎఎస్ డిప్యూటీ కమిషనర్ స్వామి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హయత్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్ ఎంఎంసి ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ నాగేంద్ర,డిఈ కనకయ్య,ఏఈ విగ్నేశ్వర, స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ విగ్నేష్ హాజరై క్యాంప్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ క్రీడలు,వ్యక్తిత్వ వికాసం వివిధ రంగాల్లో శిక్షణ పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. యువత సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి కోచింగ్ క్యాంపులు ఎంతో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బి.యన్.రెడ్డి డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు క్రాంతి గౌడ్,హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగని శ్రీనివాస్,సీనియర్ నాయకులు నూతి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి,లక్ష్మారెడ్డి, శంకరయ్య గౌడ్, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు భార్గవ్ తేజ, డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్నాద్,డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, నాయకులు నరేష్ యాదవ్,నాయిని శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రావు, మధుసూదన్ రెడ్డి, విజయ్,యోగి, కిషోర్,నాగేష్, సిద్దేశ్వర్ తదితరులు ఉన్నారు.



## రిటైర్డ్ రైల్వే ఉద్యోగి విజయానంద్ కనబడుటలేదు

**నాగోల్,(ప్రజావినికిడి):**



నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధుడు అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, ఆల్మాస్‌గూడలోని వినాయక హిల్స్, రోడ్ నెం.5,ఫేజ్-2 ప్రాంతానికి చెందిన రంగనాథ్ (36) ఫిర్యాదు మేరకు ఆయన తండ్రి విజయానంద్ (72),రిటైర్డ్ రైల్వే ఉద్యోగి, నాగోల్‌లోని కో-ఆపరేటివ్ బ్యాంకు కాలనీలో ఉన్న శ్రీనివాస వృద్ధాశ్రమంలో గత ఒకటిన్నర నెలలుగా ఉంటున్నారు.ఈ నెల 3వ తేదీ తెల్లవారుజామున 1.16 గంటల సమయంలో వృద్ధాశ్రమం నుంచి బయటకు వెళ్లిన విజయానంద్ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.
అదృశ్యమైన విజయానంద్ ఎత్తు సుమారు 5 అడుగుల 5 అంగుళాలు, బరువు 60 కిలోలు,గుండ్రటి ముఖం కలిగి ఉంటారు.ఇంటి నుంచి వెళ్లే సమయంలో తెలుపు రంగు చొక్కా,నీలం రంగు చెక్స్ నిక్కర్ ధరించి ఉన్నట్లు తెలిపారు.వృద్ధుడి ఆచూకీ తెలిసిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా నాగోల్ పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్ 8712662751కు సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ కోరారు.

## దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకం

**హిమాయత్ నగర్, (ప్రజా వినికిడి):**
భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆవిర్భావించిందనినాటి నుంచి నేటి వరకు 90 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై, విద్యారంగ సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్ అని, దేశ అభివృద్ధిలో విద్యార్థుల భాగస్వామ్యం తప్పనిసరి అని, వారి పాత్ర ఎంతో కీలకమని,ఏ సమాజానికైనా అవసరమైన సామాజిక,ఆర్థిక, రాజకీయ,నైతిక, వైజ్ఞానిక, మానవీయ విలువలు ఇచ్చే సాధన విద్యాని,ఆ విద్యనే నేటి పాలకులు భ్రష్టుపట్టిస్తున్నారని,ప్రభుత్వ విద్య పరిరక్షణకై, విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. గురువారం హిమాయత్ నగర్ లోని మగ్దూం భవన్ లో జూన్ 4 నుంచి 6 తేది వరకు మూడు రోజుల పాటు జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య,వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతులు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.శిక్షణ తరగతుల ప్రారంభానికి ముందు ఏఐఎస్ఎఫ్ శ్వేతాఅరుణ పతకాన్ని



ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ ఎగురవేశారు. అనంతరం ఈ శిక్షణా తరగతుల ప్రారంభ సభకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అధ్యక్షత వహించగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా శిక్షణా తరగతులను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ, భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్ర్యం కోసం ఉద్యమించిందని ఏకైక విద్యార్థి సంఘమని, పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని కొనియాడారు.ఈ శిక్షణ తరగతులతలో ఏఐఎస్ఎఫ్ పూర్వ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లాఖాద్రి, జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్, ఏఐఎస్ఎఫ్ పూర్వ రాష్ట్ర నాయకులు మంద పవన్, రామావత్ అంజయ్య నాయక్,పల్లె నరసింహ, మారుపాక అనిల్ కుమార్,లక్ష్మీ నారాయణ, ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్,రాష్ట్ర ఆఫీస్ బెరర్స్ గ్యార నరేష్, రెహమాన్,బానోత్ రఘురాం,సి. రాజు,బాలసాని లెనిన్,కాసోజు నాగజ్యోతి లతో పాటు 31 జిల్లాల, వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కర్ణంగూడను జిల్లాకు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

### రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి..

### -ప్రజాపాలనప్రగతి ప్రణాళిక గ్రామసభలో కలెక్టర్ పిలుపు..






**రంగారెడ్డి,(ప్రజావినికిడి):** ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఇబ్రహీంపట్నం మండలం కర్ణంగూడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్థులతో నేరుగా మమేకమయ్యారుగ్రామాభివృద్ధి, వ్యవసాయం, పారిశుద్ధ్యం,విద్య, మౌలిక సదుపాయాలు, ఓటరు జాబితా పునర్వ్యమర్శ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.వర్షాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే పరిస్థితులు ఉన్నందున రైతులు వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న వరి సాగుపై జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.
వర్షాకాలంలో నీటి కాలుష్యం,దోమల వ్యాప్తి, అంటువ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని,ప్రతి కుటుంబం ఆరోగ్య రక్షణకు సహకరించాలని కోరారు.వర్షాలు ప్రారంభమైన వెంటనే గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని,ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు.
ప్రతి ఇంటిలో తడి చెత్త,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించిన కలెక్టర్,తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేయవచ్చని,పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా తిరిగి వినియోగించవచ్చని తెలిపారు. గ్రామస్థుల అభ్యర్థన మేరకు చెత్త సేకరణ డబ్బాలను అందజేస్తామని, వాటిని సక్రమంగా వినియోగించి జిల్లాకు ఆదర్శంగా నిలవాలని కోరారు.నెల రోజుల తర్వాత గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ పరిస్థితిని పరిశీలిస్తామని స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంపోస్ట్ యూనిట్‌ను పూర్తి స్థాయిలో వినియోగించి సేంద్రియ వ్యర్థాలను ఎరువుగా మార్చాలని సంబంధిత అధికారులకు సూచించారు.రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తోందని అధికారులు వివరించారు. యూరియా,డీఏపీ తదితర ఎరువులను ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా మాత్రమే అందజేయనున్నట్లు తెలిపారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు యాప్‌ను అనుసంధానం చేసినందున రైతులు తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, తప్పుడు వివరాలు నమోదు చేస్తే ఎరువుల కేటాయింపులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక ఓటరు జాబితా పునర్వ్యమర్శ కార్యక్రమంలో ప్రతి అర్హుడి పేరు నమోదు అయ్యేలా ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.కర్ణంగూడ ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభానికి గ్రామస్థులు ముందుకు రావాలిగ్రామంలో మూతపడిన ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు గ్రామస్థులు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. చిన్నారులను దూర ప్రాంతాలకు పంపకుండా గ్రామంలోనే విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.డీసీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.తాగి వాహనం నడపడం,ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా కుటుంబ పోషకులు ప్రాణాలు కోల్పోతున్నారని, కుటుంబ సభ్యులు భద్రతా నిబంధనలు పాటించేలా చూసుకోవాలని కోరారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల వినియోగం గమనిస్తే వెంటనే డయల్-100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుమల రెడ్డి, ఉపసర్పంచ్,జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు,గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చిదర నాగేందర్ పెళ్లిరోజు వేడుకలు.

**దిల్సుఖ్నగర్,(ప్రజావినికిడి):**
గద్దన్నారం ఆర్యవైశ్య సంఘం మాజీ ప్రెసిడెంట్ శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం మాజీ చైర్మన్ సాయి విశ్వనాథ అన్నపూర్ణ సేవా సమితి ఫౌండర్ వైస్ చైర్మన్ చిదర నాగేందర్ పెళ్లిరోజు సందర్భంగా గడ్డి అన్నారంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవాలయం లో నాగేందర్ గుప్తా కు దేవాలయ ప్రధాన





అర్చకులచే ఆశీర్వచనం ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరంరంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వక్కా లంక శ్రీనివాసరావు దేవాలయ కమిటీ సభ్యులచే శాలువతో ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో చిదర కుటుంబ సభ్యులు దేవాలయ కమిటీ సభ్యులు స్నేహితులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఢిల్లీ అగ్నిప్రమాద ఘటనలో అరుదైన దృశ్యం

**ప్రమాదం నుంచి బయటపడేందుకు కిందకు దూకిన బాధితులు**

**కింద పరుపులు పరచి కాపాడిన తండ్రీ కొడుకులు**

**సోషల్ మీడియాలో వారిపై సరవ్తరా ప్రశంసలు**



**న్యూఢిల్లీ, జూన్ 4 (ప్రజావినికిడి):** దేశరాజధాని ఢిల్లీలోని ఒక లాడ్జ్‌లో బుధవారం జరిగిన ఘోర అగ్ని ప్రమాదం ఘటనలో 21 మంది మృత్యువాతపడ్డారు. అయితే, స్థానికంగా షాపు నిర్వహిస్తున్న తండ్రీకొడుకులు భవనంలో చిక్కుకున్న అనేక మంది ప్రాణాలను కాపాడారు. ప్రస్తుతం వారిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. బుధవారం ఉదయం భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అనేక మంది చిక్కుకుపోయారు. వారు కిందకు వచ్చేందుకు ఏ అవకాశమూ లేకపోయింది. దీంతో కొందరు భవనం నుంచి కిందకు దూకేందుకు సిద్ధమయ్యారు. కిందకు దూకితే ఏం కాదుగా అంటూ అక్కడున్న వారిని ఆందోళనతో ప్రశ్నించారు. ఈ క్రమంలో రియాజుద్దీన్, ఆయన కుమారుడు అర్మాన్ రంగంలోకి దిగారు. క్షణకాలం కూడా ఆలస్యం చేయకుండా భవనానికి సమీపంలో నేలపై కొత్త పరుపులను పరిచారు. దీంతో, బాధితులు వాటిపైకి సురక్షితంగా దూకి తమ ప్రాణాలను కాపాడుకున్నారు. 'ఉదయం నేను షాపు వద్దకు వచ్చేసరికే అక్కడ పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో కూడా మంటలు వ్యాపించాయి. లోపలికి వేళ్లేందుకు, బయటకు వచ్చేందుకు అసలు ఏ దారీ లేకుండా పోయింది. మమ్మల్ని కిందకు దూకేయమంటారా అంటూ పై అంతస్తుల్లోని వారు భయంతో ప్రశ్నించారు. దీంతో, వెంటనే నేను మా షాపులోంచి 20 నుంచి 25 వరకూ పరుపులు, క్విల్ట్స్‌ను తీసుకొచ్చి భవనం బయట పరిచాను' అని అర్మాన్ అన్నారు. 'ఈ క్రమంలో మాకు రూ.2 లక్షల వరకూ నష్టం వచ్చింది. బాధితులకు దుప్పట్లు కూడా ఇచ్చాము. మృతులను బయటకు తెచ్చేందుకు కూడా దుప్పట్లను ఇచ్చాము. మా వద్ద ఉన్నవన్నీ ఇచ్చేశాము. మానవత్వపు కోణంలో చూస్తే ఎవరైనా ఒకటే. హిందువైనా, ముస్లింలైనా మనందరం భారతీయులమే. కాబట్టి, కష్టాల్లో ఉన్న సోదరులకు స్నేహం చేయడం మా బాధ్యత' అని అర్మాన్ తండ్రి రియాజుద్దీన్ అన్నారు. దీంతో, ఈ తండ్రీకొడుకులపై ప్రస్తుతం సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది.

# టూ వీలర్ స్కిడ్..దూసుకెళ్లిన బస్సు

## ఇంజనీరింగ్ విద్యార్థి దుర్మరణం

**హైదరాబాద్,జూన్4 (ప్రజావినికిడి):** నగరంలో కురిసిన కొద్దిపాటి వర్షానికి రోడ్డుపై బురద చేరింది. ఇదే ఓ విద్యార్థి ప్రాణాలు పోవడానికి కారణమైంది. సికింద్రాబాద్ పరిధిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. నగరంలో కురిసిన వర్షానికి రోడ్డుపై బురద చేరింది. ఈ క్రమంలో బైకుపై వస్తున్న ఓ యువకుడు స్కిడ్ అయి.. అదే సమయంలో పక్కనే వెళ్తున్న ఆర్టీసీ బస్సు కిందికి దూసుకుపోయాడు. బస్సు అతడి పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న మార్కెట్ స్టేషన్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడు గురునానక్ కాలేజీలో బీటెక్ చదువుతున్న మదన్ మోహన్‌గా గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. మదన్ మోహన్ అకాల మరణంతో అతని కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

# రష్యాలో కొనసాగిన లోకేశ్ పర్యటన

## బిజినెస్ ఫోరమ్‌లో పెట్టుబడులపై చర్చ

**అమరావతి,జూన్4 (ప్రజావినికిడి):** రష్యాలో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న ఎస్పీఐఈఎఫ్ బిజినెస్ ఫోరం సదస్సులో ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. భారత్, రష్యాల మధ్య ఉన్న సుదీర్ఘ సాంకేతిక, ఆర్థిక అనుబంధాన్ని గుర్తుచేస్తూ, 2030 నాటికి 100 బిలియన్ల ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యాన్ని చేరుకోవడంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో ఆంధ్రప్రదేశ్‌ను 2.5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ ధ్యేయమని ప్రకటిస్తూ.. అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలను కేవలం పెట్టుబడిదారులుగా కాకుండా రాష్ట్ర అభివృద్ధిలో సమాన భాగస్వాములుగా ఆహ్వానించారు. ఈ సదస్సులో భాగంగా రష్యాకు చెందిన ప్రముఖ ఉక్కు దిగ్గజం 'నోవోస్టల్-ఎం సంస్థ చైర్మన్ ఇవాన్ డెమ్చెంకోతో మంత్రి లోకేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. భారతదేశంలో అత్యాధునిక ఈఏఎఫ్ (ఇంఈ) గ్రీన్ స్టీల్ ఎ÷-లాంట్ నిర్మాణాన్ని చేపట్టాలని, అదేవిధంగా ఏపీలోని ప్రతిష్ఠాత్మక పారిశ్రామిక హబ్ 'శ్రీసిటీ'లో రైల్వే ట్రాక్ రోలింగ్ మిల్లును ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ 'సిస్టమా' ప్రెసిడెంట్ తాగిర్ సిట్దేకోవ్‌తో జరిగిన సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేష్.. రాష్ట్రంలో సరికొత్త రవాణా, సాంకేతిక ప్రాజెక్టులపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అంతర్గత జలరవాణా మార్గాలలో పర్యావరణ అనుకూల 'ఎలక్ట్రిక్ రివర్ మెట్రో' పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించాలని కోరారు. దీంతో పాటు భవిష్యత్ సాంకేతికతలకు కేంద్రంగా నిలుస్తున్న ఏపీ 'క్వాంటమ్ వ్యాలీ ఫ్రేమ్ వర్క్' ప్రాజెక్టులో సిస్టమా సంస్థను భాగస్వామి కావాల్సిందిగా మంత్రి నారా లోకేష్ ఆహ్వానించారు. లోకేశ్‌తో లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు ఉన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై మరోమారు ప్రకశార్ రాజ్ సెటైర్లు

# ఘాటుగా తిప్పికొట్టిన నిర్మాత బండ్ల గణేశ్



**హైదరాబాద్,జూన్4(ప్రజావినికిడి):** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అంశంలో నటుడు ప్రకాశ్ రాజ్, నిర్మాత బండ్ల గణెశ్ మధ్య సోషల్ మీడియా ఎక్స్‌లో వార్ నడుస్తోంది. తెలంగాణలో జనసేన పోటీ చేస్తుందంటూ పవన్ చేసిన వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ సెటైర్ వేస్తే.. ప్రకాశ్ రాజ్‌కు బండ్ల గణెశ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో జనసేన పోటీపై ఎక్స్‌లో పోస్ట్ చేసిన ప్రకాశ్ రాజ్.. పవన్‌ను ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'మీరొస్తామంటే మేమొద్దంటామా.. రండి దొర. సింగిల్‌గా వస్తున్నారా.. పొత్తుతో వస్తున్నారా చెప్పి రండి' అని ప్రకాశ్ రాజ్ పోస్ట్ చేశారు. ప్రకాశ్‌రాజ్ పోస్ట్‌కు బండ్ల గణెశ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రతి దాంట్లో ఎందుకు వేలు పెడతావంటూ ప్రశ్నించారు. 'అసలు నువ్వెవరు.. తమిళోడివా? తెలుగోడివా? కన్నడిగుడివా? ప్రతి విషయంలో జడ్జిమెంట్ ఇవ్వడానికి నువ్వేమైనా ప్రధానివా. అందరి విషయాల్లో దూరి హీరోలా ఫీలవ్వకు. ముందు నీ అడ్రస్ నువ్వు తెలుసుకో. తర్వాత ప్రపంచాన్ని మార్చే ప్రయత్నం చేయ్' అంటూ ప్రకాశ్ రాజ్‌ను ఉద్దేశించి బండ్ల గణెశ్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ప్రకాశ్ రాజ్, బండ్ల గణెశ్ మధ్య సోషల్ మీడియా ఎక్స్ వేదికగా జరుగుతున్న వార్.. చర్చనీయాంశంగా మారింది.

# కార్మికులకు అండగా నిలిచేది బిఆర్ఎస్

**కార్మికుల సమస్యలపై సిఎంకు పట్టింపు లేదు -జలమండలి గేట్ మీటింగ్‌లో తలసాని శ్రీనివాసయాదవ్**





**హైదరాబాద్,జూన్4(ప్రజావినికిడి):** ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై పోరాడేది గులాబీ జెండా మాత్రమేనని మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం ఖైరతాబాద్ జలమండలి కార్యాలయం వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌కు ఆయన హాజరై ప్రసంగించారు. వాటర్ బోర్డులో 50 సంవత్సరాల లో ఎన్నడూ లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం 650 మంది ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వాటర్ వర్క్స్ బోర్డు లోని ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై అవగాహన ఉన్న రాంబాబు యాదవ్‌ను 6 వ తేదీన జరిగే గుర్తింపు ఎన్నికలలో గెలిపించుకోవాలని తలసాని పిలుపునిచ్చారు. మున్సిపల్ శాఖను తన వద్ద పెట్టుకున్నముఖ్యమంత్రి రెండున్నర సంవత్సరాలలో ఒక్కసారైనా సమీక్ష చేశారా? అని తలసాని ప్రశ్నించారు. మీ సమస్యలపై ముఖ్యమంత్రికే పట్టింపు లేనప్పుడు ఆ పార్టీకి సంబంధించిన వ్యక్తిని గెలిపిస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలన చేతకాక ప్రశ్నించే వారిపై ఎదురుదాడి చేస్తున్నారని, అక్రమ కేసులు పెడుతున్నారని తలసాని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ ప్రభుత్వం అవగాహన, ప్రణాళిక లేకుండా మూడు కార్పొరేషన్లుగా విభజించి ఉద్యోగులు, ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని తలసాని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ రోజు కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా త్రాగునీటిని సరఫరా చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం త్రాగునీటిని కూడా సక్రమంగా ఇవ్వలేకపోతుందని మండిపడ్డారు. మీకు అండగా ఉండేది బీఆర్ఎస్ పార్టీ అని, మీ హక్కుల కోసం అసెంబ్లీ లోపల, బయట ప్రభుత్వాన్ని నిలదీస్తామని ప్రకటించారు. మీ కోసం గొంతుక వినిపించే గులాబీ జెండాకు

మద్దతు తెలపాలని తలసాని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో బోర్డులోని అనేక సమస్యలను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. అటు సూర్యుడు ఇటు పొడిచినా మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తలసాని హామీ ఇచ్చారు.

---------------

# రాష్ట్రంలో తగ్గని ఎండల తీవ్రత

**అంగన్‌వాడీ కేంద్రాలకు 14 వరకు సెలవులు -15న తిరిగి ప్రారంభించాలని ఆదేశాలు**

**హైదరాబాద్ ,జూన్4(ప్రజావినికిడి):** రాష్ట్రంలో భానుడి భగభగలకు జనం అల్లాడిపోతున్నారు. మునుపెన్నడూ లేని విధంగా మే నెల ముగిసినా ఎండల తీవ్రత, వడగాల్పుల ప్రభావం ఏమాత్రం తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో చిన్న పిల్లలు, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులను పొడిగించింది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓఝ వేసవి సెలవులను జూన్ 13 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 14వ తేదీన ఆదివారం కావునా.. జూన్ 15 నుండి ఈ కేంద్రాలు యథావిధిగా తిరిగి పనిచేయడం ప్రారంభిస్తాయి.

నిజానికి ముందస్తు ప్రణాళిక ప్రకారం జూన్ 2వ తేదీ నుంచే అంగన్‌వాడీ కేంద్రాలను, పాఠశాలలను పునఃప్రారంభించాలని ప్రభుత్వం భావించింది. అయితే, జూన్ మొదటి వారంలో కూడా ఉష్ణోగ్రతలు 40 నుండి 45 డిగ్రీల సెల్సియస్ దాటుతుండటం, మధ్యాహ్నం వేళల్లో తీవ్రమైన ఉష్ణగాలులు వీస్తుండటంతో తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. చిన్న పిల్లలు ఎండ దెబ్బకు గురయ్యే ప్రమాదం ఉండటంతో

ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సైతం ఎండల తీవ్రత కారణంగా వేసవి సెలవులను పొడిగించిన సంగతి తెలిసిందే. పాఠశాలల మాదిరిగానే అంగన్‌వాడీ కేంద్రాలను కూడా జూన్ 14 వరకు మూసి ఉంచాలని, విద్యాసంస్థలతో పాటే జూన్ 15న ఒకేసారి తెరవాలని ప్రభుత్వం భావిస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే వారు 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలు కావడంతో వారికి రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. ఇలాంటి వాతావరణంలో వారు బయటకు వస్తే వడదెబ్బ తగిలి డీహైడ్రేషన్, జ్వరం బారిన పడే అవకాశం ఉంది. అందుకే వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ప్రభుత్వం ఈ పొడిగింపు నిర్ణయం తీసుకుంది. సెలవుల పొడిగింపు కేవలం చిన్న పిల్లల రాకకు మాత్రమే వర్తిస్తుంది. అయితే అంగన్‌వాడీల ద్వారా గర్భిణులు, బాలింతలకు అందే పౌష్టికాహారం పంపిణీకి ఎలాంటి ఆటంకం కలగకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టనున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అంగన్‌వాడీ సిబ్బందితో పాటు, చిన్నారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారిక మార్గదర్శకాలు, జీవో త్వరలోనే విడుదల కానున్నాయి.

# 50 నుంచి 100 శాతం భూముల విలువ పెంపు

**కీలక వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి**

**జూన్ 5 నుంచి కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయని ప్రకటించిన ప్రభుత్వం**

**ఈ పెంపుతో ఖజానాకు రూ.1,400 కోట్ల అదనపు ఆదాయం అంచనా**

**రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు లేదని, సబ్-రిజిస్ట్రార్ల అధికారాలకు కోత విధించినట్లు వెల్లడి**



**హైదరాబాద్ ,జూన్4(ప్రజావినికిడి):**
తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భూముల విలువలు 50 నుంచి 100 శాతం వరకు పెరగనున్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఖజానాకు అదనంగా సుమారు రూ.1,400 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. తెలంగాణలో భూముల మార్కెట్ విలువలను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. జూన్ 5వ తేదీ నుంచి సవరించిన కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయి.

ఈ నేపథ్యంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ, వాస్తవ మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రభుత్వ విలువలను సవరించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ముఖ్యంగా అధిక డిమాండ్ ఉండే శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఖాజాగూడ వంటి ప్రాంతాల్లో పెంపు ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అయితే, రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచే ఆలోచన లేదని మంత్రి స్పష్టం చేశారు.అదే సమయంలో, పరిపాలనలో పారదర్శకత పెంచేందుకు సబ్-రిజిస్ట్రార్ల అధికారాలను గణనీయంగా తగ్గించినట్టు తెలిపారు. కొత్త రేట్లపై ప్రజల సందేహాలు, ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనున్నట్టు హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగాయని అన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితాలో పెట్టిందని అన్నారు.

ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం గురించి కూడా మంత్రి మాట్లాడారు. ఈ పథకం కోసం ఇప్పటివరకు రూ.7,000 కోట్లు విడుదల చేశామని, ఒకవేళ కేంద్రం నుంచి నిధులు రాకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే బిల్లులు చెల్లించి ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తుందని భరోసా ఇచ్చారు.

## భూముల విలువ పెంపు

**: రిజిస్ట్రేషన్ ఆఫీసులకు పోటెత్తిన జనం**

తెలంగాణలో భూముల మార్కెట్ విలువలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయనే వార్తల నేపథ్యంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు జనంతో కిటకిటలాడాయి. పాత ధరలకే రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకునేందుకు గురువారం ఉదయం నుంచే ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 4న రాత్రి 7:30 గంటల వరకు పనివేళలను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న వాస్తవ ధరలకు, అధికారిక రిజిస్ట్రేషన్ విలువలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది రేపటి నుంచి అమలులోకి వస్తుండటంతో, పెరిగే ఛార్జీల భారం నుంచి తప్పించుకునేందుకు కొనుగోలుదారులు కార్యాలయాల వద్ద బారులు తీరారు.

ప్రజల రద్దీ, విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న రెవెన్యూ శాఖ, ప్రత్యేకంగా గురువారం పనివేళలను పొడిగించింది. టోకెన్లు తీసుకున్న వారందరి రిజిస్ట్రేషన్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. ప్రభుత్వం పనివేళలు పొడిగించి సౌలభ్యం కల్పించినా, భారీ సంఖ్యలో జనం రావడంతో వ్యవస్థపై ఒత్తిడి నెలకొంది.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కాటమయ్యకిట్ల పై అవగాహనకార్యక్రమం

## సీఎం, మంత్రికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన గీత కార్మికులు



**నల్గొండ,పెద్ద బండ జూన్ 04(ప్రజావినికిడి):** గీత కార్మికులు, గౌడ కులస్తుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని 20వ డివిజన్ కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్ అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ శివారులోని రాంనగర్ వద్ద గీత కార్మికుల సంక్షేమం కోసం రూపొందించిన కాటమయ్య కిట్ల శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాటమయ్య కిట్టు ఉపయోగించడం వల్ల ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుంచి జారిపడినప్పటికీ ఎటువంటి ప్రమాదం జరగదన్నారు. ప్రతి గీత కార్మికుడు ఈ కిట్లను ఉపయోగించాలన్నారు. ఈ కిట్లు రూపొందించిన సీఎం రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 42 వ డివిజన్ కార్పొరేటర్ అల్లి మల్లికార్జున్, 6వ డివిజన్ కార్పొరేటర్ రత్నగిరి శ్రీనివాస్,ఎక్సైజ్ సీఐ ప్రసాద్ గౌడ్, గొల్లగూడ గీత కార్మిక సొసైటీ అధ్యక్షుడు సముద్రాల మల్లికార్జున్ గౌడ్, సముద్రాల సైదులు గౌడ్, కొండ వెంకన్న గౌడ్, మొగుళ్ళ సైదులు గౌడ్, సముద్రాల సైదులు, సముద్రాల యాదగిరి, సముద్రాల వెంకటేశం, సోమలింగం, మధు, లింగస్వామి, శ్రీను, నల్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమికి బీటలు

## 8వతేదీ ఇండీ కూటమిని బహిష్కరించిన డిఎంకె

## హాజరు కాబోవడం లేదని ప్రకటన విడుదల




**న్యూఢిల్లీ,జూన్4 (ప్రజావినికిడి):** అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇండియా కూటమికి బీటలు వారాయి. ఇందులో భాగస్వామి అయిన డీఎంకే కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 8వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఇండియా కూటమి సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ పాల్గొనే ఈ భేటీకి వెళ్లే ప్రసక్తే లేదంటూ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ తమకు తీవ్ర ద్రోహం చేసిందంటూ డీఎంకే సంచలన ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ పార్టీ వైఖరితో డీఎంకే శ్రేణులు తీవ్ర మనస్తాపం చెందాయని వివరించింది. అందులో భాగంగా కేడర్ భావాలను గౌరవిస్తూనే ఇండియా కూటమి భేటీకి దూరంగా ఉండాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో వివరించింది. జూన్ 8వ తేదీన ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ వేదికగా ఇండియా కూటమి అత్యవసర సమావేశం జరగనుంది. ఈ కూటమి సమావేశానికి హాజరు కావాలని ఆ పార్టీ భాగస్వామ్య కూటమిల నుంచి డీఎంకేకు ఆహ్వానం అందింది. అయినప్పటికీ.. హాజరు కాకూడదని డీఎంకే అధిష్ఠానం నిర్ణయించింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవర్తించిన తీరుపై డీఎంకే శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వచ్చింది. తమ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని క్షమించేది లేదంటూ డీఎంకే ఒక ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. ఇండియా కూటమి ఏర్పడినప్పటి నుంచి డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా డీఎంకే గుర్తు చేసింది. నీట్, ఒకే దేశం–ఒకే సారి ఎన్నికలు, వక్ఫ్ చట్టాలకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో తమ పోరాటం కొనసాగుతుందని డీఎంకే వెల్లడించింది. కూటమితో భేటీకి దూరంగా ఉన్నప్పటికీ, ప్రజా వ్యతిరేక విధానాలపై ఇతర పార్టీల పోరాటాలకు మద్దతు ఇస్తామని డీఎంకే ప్రకటించింది. దీంతో డీఎంకే – కాంగ్రెస్ బంధంలో వివాదం ముదిరినట్లు అయింది. అంతేకాకుండా జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమికి డీఎంకే భారీ షాక్ ఇచ్చినట్లు అయింది.

# 5, 6, 7 తేదీల్లో హైటెక్స్ లో చేనేత వస్త్ర ప్రదర్శన

**హైదరాబాద్,జూన్4(ప్రజావినికిడి):**అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందిన పోచంపల్లి 'ఇక్కత్' వస్త్ర ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ఈనెల 5,6,7 తేదీల్లో ప్రత్యేక వస్త్ర ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. పోచంపల్లి చేనేత కళాకారుల జీవన ప్రమాణాల మెరుగుపరిచే లక్ష్యంతో జూన్ 5, 6, 7 తేదీల్లో హైదరాబాద్ హైటెక్స్ లో 'ట్రెడ్ పోచంపల్లి' పేరిట వస్త్ర ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరచేందుకు ఏర్పాటు చేసే ఈ ఎగ్జిబిషన్ లో దాదాపు 100 పైగా స్టాల్స్, మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల ద్వారా కూడా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.

----------------

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్ సిగ్నల్




**ఆదిలాబాద్,జూన్4(ప్రజావినికిడి):**ఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది . ఎయిర్ పోర్టుకు 1580 ఎకరాలు ఇవ్వడానికి సిద్ధమైన రాష్ట్ర సర్కార్ ప్రతిపాదన లేఖను రక్షణ శాఖ జాయింట్ సెక్రెటరీ మహంతికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అందించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లేఖ పట్ల సానుకూలత తెలిపింది కేంద్రం. రక్షణ శాఖ చెందిన 400 ఎకరాలు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే1580 ఎకరాలు కలిపి1980 ఎకరాల్లో ఎయిర్ ఫోర్స్ స్టేషన్, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సానుకూలంగా ఉన్నట్లు కేంద్రం తెలిపింది. కేంద్రం నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై సానుకూలంగా ఉన్న ప్రధాని మోడీ, సీఎం రేవంత్ కు ఎమ్మెల్యే పాయల్ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభలు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు




**అనంతగిరి : జూన్ 14(ప్రజావినికిడి):** అనంతగిరి మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామసభలకు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు, ప్రజల సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై గ్రామస్థులకు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, సమస్యలను స్వీకరించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారులు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్య, ఆరోగ్యం, ఉపాధి తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజా పాలనను మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అవయవ మార్పిడి చట్టానికి ఆమోదం

**బీచ్ షాక్స్ పాలసీకు కేబినెట్ ఆమోదం**

**భీమిలీ తదితర బీచ్‌లలో పైలట్ ప్రాజెక్టుగా అమలు**

**క్వాంటమ్ వ్యాలీ భూములకు స్టాంపు డ్యూటీ మినహాయింపు**

**ఏవియేషన్ పాలసీ-2026కు కేబినెట్ ఆమోదం**

**కృష్ణా నది తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు**

**ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంపు**

**ఎపి కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్ధసారథి**



**అమరావతి,జూన్ 04 (ప్రజావినికిడి):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఆ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ చట్టం అమలుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. 2011 కేంద్ర చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. అవయవ మార్పిడి ప్రక్రియలో పారదర్శకత, వైద్య సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే అమలులో ఉన్న విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. సుప్రీం కోర్టు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. బీచ్ షాక్స్ పాలసీకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భీమిలి, విశాఖపట్నం, శ్రీకాకుళం, చీరాల బీచ్‌లలో పైలట్ ప్రాజెక్టుగా ఈ పాలసీ అమలు చేయనున్నారు. గోవా, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల అనుభవాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే బీచ్ షాక్స్‌లు తెరిచి ఉంచడానికి అనుమతి ఇవ్వనున్నారు. పరిమిత రకాల మద్యం విక్రయాలకు మాత్రమే అనుమతి ఉండనుంది. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే తదుపరి విస్తరించే అవకాశం ఉంది. రాజధాని అమరావతి అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఏవియేషన్, ఉపాధి, మత్స్యరంగం, పోలవరం, పారిశ్రామిక పార్కులు, పోర్టులు, పర్యాటకం వంటి వివిధ రంగాల్లోని ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి కేటాయించిన భూమి రిజిస్ట్రేషన్‌పై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపును ఆమోదించింది. రాష్ట్రంలో రిజర్వాయర్ల కేజ్ కల్చర్ పాలసీ–2025 ముసాయిదాకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. మద్దువలస, యేలేరు రిజర్వాయర్లలో ఫిషిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు కేజ్ కల్చర్ యూనిట్ల ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ పాలసీ–2026కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే అగ్రిగోల్డ్ తదితర డిపాజిటర్ల కేసుల పరిష్కారం కోసం 21 పోస్టుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చిత్తూరు జిల్లాలో వ్యవసాయ శాఖ భూమిపై సోలార్ విద్యుత్ ఎ÷–లాంట్ ఏర్పాటుకు 30 ఏళ్ల లీజు ఇవ్వడానికి అనుమతి ఇస్తూ కేబినెట్ నిర్ణయిం తీసుకుంది. ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.300 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ హామీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కృష్ణా నది తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు టెండర్లకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. రాజధాని అమరావతిలో పలు నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. పోలవరం సహా వివిధ ప్రాజెక్టుల పనులకు పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీలు, కార్పొరేషన్లు, గురుకులాల్లో పని చేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలనే ప్రతిపాదనపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సీపీఎస్ అమల్లోకి రాకముందు ఇచ్చిన నోటిఫికేషన్లలో ఎంపికై.. వివిధ కారణాలతో సీపీఎస్ అమలు తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారికి పాత పింఛను వ్యవస్థ అమలు చేయాలనే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీలో సవరణలకు కేబినెట్ ఆమోదించింది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ ను జులై 1 నుంచి గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేసే ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.

# యువతను తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటా

## దేశానికి యువతే ప్రాణం

**ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ వెల్లడి**




**అమరావతి,జూన్ 04 (ప్రజావినికిడి):** తన రాజకీయ ప్రయాణంలో యువత పాత్రను ప్రత్యేకంగా స్మరించుకుంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్.. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 2008లో ప్రజారాజ్యం పార్టీ(పీఆర్‌పీ) యువజన విభాగం 'యువరాజ్యం' కోసం పటిష్ఠమైన యువజన విభాగం నిర్మించాలని ప్రణాళిక చేశానని తెలిపారు. జనసేన పార్టీని స్థాపించి 12 ఏళ్లలో ఎన్నో కష్టాలు, పోరాటాలను అధిగమించిన తర్వాత.. పార్టీ కార్యకర్తలు ఇప్పుడు అనుభవం, పరిణితితో నిండి, సంస్థాగత బాధ్యతలు చేపట్టడానికి, రాజకీయాలు నిర్వహించడానికి, ప్రజా సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ యువరాజ్యం యువజన విభాగానికి పవన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 2005 నుంచి ఇప్పటి వరకు తనను విశ్వసించి అండగా నిలిచిన యువతకు పవన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిజాయితీ, నిబద్ధత, దేశభక్తి కలిగిన యువతను, చైతన్యవంతమైన నాయకులను తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తానని పవన్ ప్రతిజ్ఞ చేశారు. నూతన భారత్.. జెన్‌జెడ్ తరం నుంచి అద్భుతమైన నాయకుల ఆవిర్భావానికి సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. జెన్‌జెడ్ తరం.. బుజ్జగింపు రాజకీయాలు, వంశపారంపర్య రాజకీయాలు, కుల రాజకీయాలు, విభజన రాజకీయాలు, ప్రాంతీయ రాజకీయాలతో విసిగిపోయిందని అభిప్రాయపడ్డారు. ఈ తరం.. జవాబుదారీతనం గల రాజకీయాలను తీసుకురాగల నాయకుల కోసం ఎదురుచూస్తోందని చెప్పారు. అంతేగానీ, ప్రపంచ వేదికలపై భారత్‌ను బలహీనపరిచే నాయకుల కోసం కాదన్నారు. బలమైన, పటిష్ఠమైన భారత్‌ను నిర్మించగల నాయకుల కోసం జెన్‌జెడ్ యువత ఎదురుచూస్తోందని ఎక్స్ ఖాతాలో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

జనసేన పార్టీ నిర్మాణ సమాచార సేకరణ కమిటీలను ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ నియమించారు. జనసైనికుల నుంచే భవిష్యత్తు నాయకత్వాన్ని తీర్చిదిద్దే వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశామని అధినేత చెప్పుకొచ్చారు. 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసే దిశగా కసరత్తు చేస్తున్నామని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కేడర్ ఆధారిత నాయకత్వ వ్యవస్థను మరింత పటిష్ఠం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. క్షేత్రస్థాయి సమాచారాన్ని పరిశీలించి పార్టీ బాధ్యతల కేటాయింపుపై తుది నిర్ణయం తీసుకుంటామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఎపిలో పలు జిల్లాల్లో వర్షాలు

## నేడు కూడా వర్షాలు కురిసే అవకాశం



**విశాఖపట్నం,జూన్ 04 (ప్రజావినికిడి):):**ఏపీలో గురువారం పలు జిల్లాల్లో వర్షాలు కురిశాయి. సాయంత్రం ఐదు గంటల సమయానికి పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంటలో 30.5 మి.మీ., గుంటూరు జిల్లా తాడేపల్లిలో 27.2 మి.మీ., అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 18.5మి.మీ., విజయనగరం జిల్లా గుర్లలో 14.5 మి.మీ. వర్షపాతం నమోదైందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దక్షిణ తెలంగాణ, దానిని ఆనుకొని ఉన్న కోస్తాంధ్ర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో శుక్రవారం పోలవరం, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, తదితర జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. గురువారం మార్కాపురం జిల్లా నందనమారెళ్లలో 44.7 డిగ్రీలు, అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో 43.8, బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 43.7, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 43.6, కృష్ణా జిల్లా కంకిపాడులో 43.4, ప్రకాశం జిల్లా కొండపిలో 43, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడులో, నెల్లూరు జిల్లా గూడూరులో 44 డిగ్రీలు, కృష్ణా జిల్లా పెదపారుపూడి, పల్నాడు జిల్లా అమరావతిలో 43.4, కంచికచర్లలో 43.2, గుంటూరు జిల్లా రాయపూడిలో 43, ప్రకాశం జిల్లా చీమకుర్తిలో 42.7, తిరుపతి జిల్లా బోనుప్లలెలో 42.4, విజయనగరం జిల్లా రాజాంలో 42.3, ఏలూరు జిల్లా కలపర్రులో 42.3, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం, తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం, ఏలూరు జిల్లా అల్లిపల్లి, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం, విజయనగరం జిల్లా దత్తిరాజేరులో 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి' అని వెల్లడించింది.

# మారుతి సుజుకి కీలక ముందడుగు...

## దేశంలో తొలి ఫ్లెక్స్-ఫ్యూయల్ కారు ఆవిష్కరణ

**100 శాతం ఇథనాల్‌తో నడిచేలా వ్యాగన్‌ఆర్ కొత్త మోడల్ రూపకల్పన**

**పాత వాహనాలను ఫ్లెక్స్-ఫ్యూయల్‌గా మార్చాలని కంపెనీలకు గడ్కరీ సూచన**

**డీజిల్‌లో 15% ఐసోబ్యూటనాల్ కలిపే యోచనలో ఉన్నామన్న కేంద్ర మంత్రి**

**కంప్రెస్డ్ బయోగ్యాస్, హైడ్రోజన్‌పైనా దృష్టి సారించామన్న మారుతి సుజుకి**




**జూన్ 4(ప్రజావినికిడి):**
దేశంలో ప్రత్యామ్నాయ, స్వచ్ఛమైన ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా వాహన తయారీ దిగ్గజం మారుతి సుజుకి కీలక ముందడుగు వేసింది. దేశపు తొలి ఫ్లెక్స్-ఫ్యూయల్ ప్యాసింజర్ కారు 'వ్యాగన్‌ఆర్ ఫ్లెక్స్-ఫ్యూయల్' ప్రోటోటైప్‌ను గురువారం ఆవిష్కరించింది. ఈ కొత్త మోడల్ E20 (20 శాతం ఇథనాల్) నుంచి E100 (100 శాతం ఇథనాల్) వరకు ఎలాంటి ఇథనాల్-పెట్రోల్ మిశ్రమంతోనైనా నడిచే సామర్థ్యం కలిగి ఉండటం విశేషం.
పెట్రోల్‌పై ఆధారపడటాన్ని తగ్గించి, జీవ ఇంధనాల వాడకాన్ని పెంచాలన్న భారత ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఈ కారును అభివృద్ధి చేసినట్లు కంపెనీ తెలిపింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యామ్నాయ ఇంధన వ్యూహంలో భాగంగా డీజిల్‌లో 15 శాతం ఐసోబ్యూటనాల్‌ను కలిపే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని వెల్లడించారు.
పాత వాహనాలను యూరో 6 ప్రమాణాలకు అనుగుణంగా ఫ్లెక్స్-ఫ్యూయల్ వెహికల్స్‌గా మార్చేందుకు కృషి చేయాలని మారుతి సుజుకి, హీరో మోటోకార్ప్ వంటి సంస్థలను గడ్కరీ కోరారు. ఈ చర్యలతో వాయు కాలుష్యాన్ని నియంత్రించవచ్చని, వెహికల్ స్క్రాపేజ్ కార్యక్రమానికి మద్దతు లభిస్తుందని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు ఆటోమొబైల్ రంగం కీలక చోదకశక్తి అని, ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆటో పరిశ్రమగా భారత్ నిలిచిందని ప్రశంసించారు.
మారుతి సుజుకి ఎండీ, సీఈఓ హిసాషి టేకూచి మాట్లాడుతూ, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), హైడ్రోజన్ వంటి ఇతర క్లీన్ టెక్నాలజీలపై కూడా తాము దృష్టి సారించామని వివరించారు. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో అమ్ముడైన మొత్తం గ్రీన్ వెహికల్స్‌లో దాదాపు సగం మారుతి సుజుకివేనని కంపెనీ మార్కెటింగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. ప్రస్తుతం ఈ కారును సాధారణ వినియోగదారులకు కాకుండా, కేవలం ఓలా, ఉబర్ వంటి ఫ్లీట్ ఆపరేటర్లు, ఇతర కమర్షియల్ అవసరాల కోసం మాత్రమే అందుబాటులోకి తెచ్చారు. ఈ కొత్త వ్యాగన్‌ఆర్‌లో 1.2-లీటర్, 4-సిలిండర్ K12N ఇంజిన్‌ను ఉపయోగించారు. అధిక ఇథనాల్ వాడకానికి అనువుగా ఉండేలా ఇంజిన్‌లో ప్రత్యేక మార్పులు చేశారు. అయితే, వాహనం పవర్, మైలేజ్ వివరాలను కంపెనీ ఇంకా అధికారికంగా వెల్లడించలేదు.
ఈ కొత్త మోడల్ ధరను ఇంకా ప్రకటించనప్పటికీ, సాధారణ పెట్రోల్ వేరియంట్ కంటే కాస్త ఎక్కువగా ఉండవచ్చని భావిస్తున్నారు. కారు వెనుక భాగంలో 'ఫ్లెక్స్ ఫ్యూయల్' బ్యాడ్జ్‌ను అమర్చడం మినహా డిజైన్‌లో పెద్దగా మార్పులు లేవు.

# పర్యావరణ పరిరక్షణే భవిష్యత్ తరాలకు వరం




ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ప్రకృతి వనరులను కాపాడుకోవడం, కాలుష్యాన్ని తగ్గించడం ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యాలు. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 1973 నుంచి ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది.
ప్రస్తుతం ప్రపంచం వాతావరణ మార్పులు, అటవీ నిర్మూలన, ప్లాస్టిక్ కాలుష్యం, నీటి కొరత వంటి అనేక పర్యావరణ సవాళ్లను ఎదుర్కొంటోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అసాధారణ వర్షపాతం, తుఫానులు, వరదలు మరియు కరువులు మానవ జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పర్యావరణ పరిరక్షణలో ప్రతి వ్యక్తి భాగస్వామ్యం కావడం అత్యవసరం. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు వివిధ అవగాహన కార్యక్రమాలు, మొక్కల నాటడం, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. "ఒక్కొక్కరు ఒక్క మొక్క" అనే సందేశంతో పచ్చదనాన్ని పెంపొందించేందుకు పిలుపునిస్తున్నారు.
పర్యావరణ నిపుణులు చెబుతున్నదేమిటంటే, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటిని పొదుపుగా వినియోగించడం, చెట్లను సంరక్షించడం, పునర్వినియోగ శక్తి వనరులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడవచ్చు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజలు ప్రకృతిని కాపాడేందుకు సంకల్పం చేయాలని, భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యత అని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు. "ప్రకృతిని కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితం" అనే సందేశంతో ఈ ఏడాది పర్యావరణ దినోత్సవ వేడుకలు కొనసాగుతున్నాయి.

# విశాఖ వేదికగా జూలైలో ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు

**పోస్టర్ ఆవిష్కరించిన విద్యార్థి నాయకులు**




**విశాఖపట్టణం,జూన్ 4(ప్రజావినికిడి):**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జాతీయ సమావేశాలు జూలై 13,14,15 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, అధ్యక్షులు రామ్మోహన్ తెలిపారు. గురువారం జగదాంబ సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ సమావేశాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి 400 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని చెప్పారు. కేంద్రంలోని ఎన్డీఎ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్ష నిర్వహణలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడంతో, పరీక్షను రద్దు చేశారని, దీంతో ఈ పరీక్షకు హాజరైన 23 లక్షల మంది అభ్యర్థులు తీవ్రమైన ఆత్మ క్షోభకు గురయ్యారని చెప్పారు. అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. కేవలం నీట్ పరీక్షలు మాత్రమే కాకుండా యుజిసి పరీక్షలు, ఆఖరికి సిబిఎస్ఎస్సి పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి ఉందన్నారు. సిబిఎస్సి పరీక్ష నిర్వహణలో విఫలం చెందిన సి బి ఎస్ సి కార్యదర్శిని తొలగించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని ఎస్ఎఫ్ఐ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు అవసరమైన పాఠ్య పుస్తకాలను కేంద్ర ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానం ప్రకారం రూపొందించి పంపిస్తుందని చెప్పారు. వాటి పుస్తకాలలో మతాన్ని బోధించే విధంగా వీటి రూపకల్పన ఉందన్నారు. విద్యను కేంద్రీకరించడం సరికాదన్నారు. విద్య వికేంద్రీకరణ జరగాలన్నారు. కేంద్ర ప్రభుత్వం, అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వేసవి రోజులలో కూడా రాష్ట్రంలోని కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాలలను నిర్వహించాయని, వాటిపై ఎటువంటి చర్య లేదన్నారు. ఎస్ ఎస్ సి లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నతంగా రాణించారని గొప్పలు చెప్పిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అడ్డగోలుగా ప్రైవేట్ విద్యా సంస్థలను ప్రోత్సహించడంతో, ఈ ఏడాది లక్ష మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లకు దూరమైనట్టు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలలో అధ్యాపకుల పోస్టులు 5 వేలు ఖాళీలు ఉన్నాయన్నారు. గీతం వంటి ప్రైవేటు విద్యాసంస్థను అధికార పార్టీ వారే నడుపుతూ, ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావాలని కోరుతూ, విద్యను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందన్నారు. ఇందుకోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.సాయి తేజ, ప్రధాన కార్యదర్శి జి. అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే బెయిల్ పిటిషన్..

**తెలంగాణ హైకోర్టు నోటీసులు**

**భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న బొల్లా బ్రహ్మనాయుడు**

**హైదరాబాద్ నార్సింగి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు**



**జూన్ 4(ప్రజావినికిడి):**
దాదాపు రూ. 1,500 కోట్ల విలువైన భూములను కబ్జా చేయడానికి ప్రయత్నించారనే తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్ పై తెలంగాణ హైకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ ల్యాండ్ గ్రాబింగ్ వివాదంలో నార్సింగి పోలీసులు తనతో పాటు మరికొందరిపై నమోదు చేసిన కేసులో అరెస్ట్ కాకుండా ఉండేందుకు ఆయన ముందస్తుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.
ఈ పిటిషన్‌ను పరిశీలించిన హైకోర్టు.. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో స్పందించాలంటూ అటు నార్సింగి పోలీసులకు, ఇటు తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి సమాచారం, ఆధారాలతో కూడిన కౌంటర్ దాఖలు చేయాలని అధికారులను న్యాయస్థానం ఆదేశించింది. ఇరుపక్షాల ప్రాథమిక వాదనలను విన్న అనంతరం, హైకోర్టు ఈ కేసు తదుపరి విచారణను ఈనెల 11వ తేదీకి వాయిదా వేసింది.

# తెలంగాణలో సెంటిమెంట్ రాజకీయం !



**జూన్ 4 (ప్రజావినికిడి):**
తెలంగాణను ముంచిన వారంతా ఇప్పుడు వీరతాళ్లు వేసుకుని..నా తెలంగాణ అంటూ ఊరేగుతున్నారు. విగ్రహాల పేరుతో కొందరు నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నారు. తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడ్డదని వాపోతున్నారు. ఇప్పుడు తెలంగాణ సెంటిమెంట్ కోసం మళ్లీ రాజకీయ రగడ మొదలయ్యింది. ఎవరికి వారు తామే తెలంగాణ భావి విధాతలమని మాట్లాడుతున్నారు. పవన్ కళ్యాణ్‌ను బూచిగా చూపి ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుతున్నారు. నిజానికి తెలంగాణ ఏర్పడ్డ తరవాత జరిగిన ద్రోహం, అంతకుముందు ఎప్పుడూ జరగలేదు. ఉమ్మడి ఎపిలో జరగనంత దోపిడీ గత 12 ఏళ్లుగా సాగుతోంది. ఎక్కడిక్కడ భూములు దోచుకున్నారు. అప్పుల చేసి దోచుకున్నారు. తెలంగాణను అప్పసుల కుప్పచేసి అనుభవిస్తున్నారు. ఎవరికి వారు తామే తెలంగాణను ఉద్ధరించామని చెప్పుకుంటున్నారు. నిరుద్యోగ సమస్య తీరలేదు. నీటి సమస్యలు తీరలేదు. నిధులు పారించలేదు. అంతెందుకు రైతులు పండించిన ధాన్యం మద్దతు ధరలకు కొని సేకరణ సక్రమంగా చేయడంలో కూడా విఫలం అయ్యారు. మక్క, జొన్న, మిర్చి, పత్తి రైతులు ఏటా పడుతున్న కష్టాలను పట్టించుకోని అసమర్థులుగా మిగిలి పోయారు. ఇకపోతే తెలంగాణలో కొత్తగా ఆస్తులు సృష్టించలేదు. అయినా పాలకులుగా పనిచేసిన వారు తామే తెలంగాణను ఉద్ధరించామని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ప్రజలకు పెన్షన్లు, ఇళు ,, ఆరోగ్యశ్రీలు ఎరగా వేసి దర్జాగా దోచేస్తున్నారు. నిజానికి ఉమ్మడి ఎపి నుంచి తెలంగాణ విడివడ్డాక తెలంగాణ అభివృద్ధి చెందిందా..లేక అప్పుల పాలయ్యిందా అంటే..అప్పుల పాలయ్యిందని లెక్కలు చెబుతున్నాయి. సమయానికి జీతాలు ఇవ్వలేని వారు పాలకులు అయ్యారు. హైదరాబాద్ మీ అయ్య జాగీరా అని జనసేనాని పవన్ కళ్యాణ్ అనగానే కొందరు ఒంటి కాలిపై లేచి..అవును మా అయ్య జాగీరే అంటున్నారు. ఎందుకంటే మూడో వ్యక్తి వస్తే..దోచుకోవడానికి అవకాశం ఉండదు కనుక...ఎగిరెగిరి పడుతున్నారు. తెలంగాణ సమాజాన్ని బెదిరిస్తున్నావంటూ పవన్‌ను చీల్చి చెండాడేంత పని చేశారు. పవన్ మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలు నిజంగానే తెలంగాణలోని కొందరికి బాధ కలిగించాయి. అందులో అనుమానం లేదు. రాజకీయంగా తెలంగాణలో ఉన్న కొందరు జనసేనలోనూ ఉన్నారు. వారికి పదవులు రావాలంటే జనసేన పక్షాన పోటీ చేయాల్సిందే. రాజకీయ పార్టీ అన్న తరవాత పోటీకి సై అంటుంది. జనసేన కూడా అదే చేసింది. అయితే మిగతా ప్రాంతాలకు, తెలంగాణకు ఓ రేఖ అడ్డంగా ఉంది. అదే సెంటిమెంట్. తెలంగాణ ప్రజలను ముంచిందే సెంటిమెంట్. ఆ సెంటిమెంట్‌తోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డది. అది అడ్డం పెట్టుకునే కెసిఆర్ కుటుంబం పదేళ్లు దర్జాగా తెలంగాణలో పాగా వేసి, ఇష్టారాజ్యంగా దోచుకున్నది. పదవులు, డబ్బులు, భూములు దోచేసారు. లక్షల కోట్లు తెలంగాణ నెత్తిన అప్పులు పెట్టారు. తరవాత గత రెండేళ్లుగా కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తోంది. అభివృద్ధి పేరిట ఊదరగొట్టిన కాంగ్రెస్ నేతలు పప్పు బెల్లాల్లా తెలంగాణను పంచుకుంటున్నారు. భూములు యధేచ్ఛగా అమ్మేస్తున్నారు. ఈ క్రమంలో పవన్ రాకతో మరోమారు సెటిమెంట్ రగిల్చి బాగుపడాలన్న ధోరణిలో పొన్నం ప్రభాకర్, కెటిఆర్, కవితలు తామే అసలుసిసలు తెలంగాణ వారుసులమని చెప్పుకునే ప్రయత్నంలో పడ్డారు. తెలంగాణ సమాజం అస్తిత్వ సంక్షోభంల పడుతున్నదనీ గొంతు చించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ఆంధ్రా ఆధిపత్యం కిందకు వెళుతోందని ప్రకటించుకున్నారు. పవన్ కళ్యాణ్ ఎంట్రీ వెనక బిజెపి, మోడీ ఉన్నారని ఆరోపిస్తున్నారు. తెలంగాణ కూడా భారతదేశంలోనే ఉందని, అందుకు బిజెపి ఎక్కడైనా పావులు కదుపుతుందని తెలుసుకోవాలి. బిజెపికి తెలంగాణ కూడా ఒక రాష్ట్రమని తెలుసు. ఇక్కడ పాగా వేయాలని ఎప్పటనుంచో కలలు కంటోంది. కనుక దాని ప్రయత్నాల్లో అది ఉంది. ఇది రాజకీయం. కెసిఆర్ కూడా భారత రాష్ట్ర సమితి అంటూ దేశాన్ని ఏలుతానని అన్ని రాష్ట్రాలు తిరిగారు. దానిని ఎవరైనా తప్పుపట్టారా అన్నది కెటిఆర్ చెప్పాలి. రాజకీయ పార్టీ పెట్టి ఇక్కడ వైఎస్ షర్మిల కూడా పాదయాత్ర చేశారు. తాను తెలంగాణ బిడ్డనని ప్రకటించుకున్నారు. అప్పుడు లేని రోషం ఇప్పుడే ఎందుకు వచ్చిందన్నది ప్రశ్న. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం స్వరాష్ట్రంలో ఆంధ్రా వలసవాదం పెరిగింది. దానికి కెసిఆర్ ఆద్యులు. ఆయనే మాకు ఆంధ్రాతో పేచీ లేదంటూ..జగన్‌ను పిలిచి భోజనం పెట్టి అలయ్ భలయ్ చేసుకున్నారు. కృష్ణా నీటిని ఎపికి దోచి పెట్టారని వస్తున్న ఆరోపణలకు కెసిఆర్ బృందం నుంచి సమాధానం లేదు. తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకుని, హైదరాబాద్ సంపదను కొల్లగొట్టడానికి వస్తున్నారని జనసేనాని పవన్ కళ్యాణ్‌ను విమర్శించే ముందు..ఇక్కడ ఎంత కొల్లగొట్టారో చెప్పాలి. ధరణి పేరుతో మోసాలు. కాళేశ్వరం పేరుతో దగా. టెలిఫోన్ ట్యాపింగ్. అస్మదీయులకు రాజ్యసభ పదవులు.. ఇలా చెప్పకుంటూ పోతే కథలు కోకొల్లలు. ఇప్పుడు రెండేళ్ల పాలనలో మంత్రులందరిపైనా అవినీతి గుప్పు మంటోంది. అయినా ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. తెలంగాణ మేధావులు నోరు మెదపడం లేదు. కాంగ్రెస్ వచ్చాకనే స్వేచ్ఛ వచ్చిందని కోదండరామ్ సార్ అంటున్నారు. అంటే కెసిఆర్ ఉన్నంతకాలం నిరంకుశ పాలనలో మగ్గామనే అర్థం కదా. తెలంగాణ అస్తిత్వం మీద దాడిలో, మోదీ, చంద్రబాబుల ఉమ్మడి ప్రణాళిక దాగి ఉందని ఘోషిస్తున్న వారు, ఏ రకమైన దాడి జరిగిందో చెప్పాలి. ఈ గడ్డపై నివసిస్తూ ఇక్కడే మమేకమైన వారంతా తెలంగాణ బిడ్డలే. వాళ్ల పిల్లల భవిష్యత్తు, వారి ఉద్యోగాలు, వ్యాపారాలు అన్నీ ఈ తెలంగాణ రాష్ట్రంతోనే ముడిపడి ఉన్నాయి. రాజకీయ పార్టీలు అన్ని చోట్లా తమ అస్తిత్వం కోసం ప్రయత్నం చేస్తుంటాయి. కెసిఆర్ కుటుంబానికి చెందిన పార్టీలే తెలంగాణకు ప్రతినిధులు కాదు. తెలంగాణ కోసం కష్టపడే వారు ఎవరైనా రాజకీయలు చేసుకునే హక్కు ఉంటుంది. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగే సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పోటీ చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనిని తప్పుపట్టడానికి లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అధికారం చలాయించిన సమైక్య పాలకులు, తెలంగాణ ఏర్పాటుతో అధికారం చేపట్టిన వారు కూడా తెలంగాణను నిలువునా దోచుకున్నారు. కాబట్టి ఎవ్వరు కూడా తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడలేదు. తమ స్వార్థ రాజకీయం కోసమే పోరాడారు. ఇంకా పోరాడుతున్నారు. ఇప్పుడు రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా ఇదే సెంటిమెంటుతో తమ ఉనికి కోసం కొందరు ఇప్పుడు నానా యాగీ చేస్తున్నారని గుర్తిస్తే మంచిది.

---------------

# వైభవ్‌పై లలిత్ మోదీ ప్రశంసలు!



2026 ఐపీఎల్ ముగిసినా 15ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ గురించి మాత్రం ఇంకా మాట్లాడుకుంటూనే ఉన్నారు. అతడు సృష్టించిన విధ్వంసం అలాంటిది మరి. ఈ సీజన్‌లో వైభవ్ అరుదైన రికార్డులు బ్రేక్ చేయడమే కాకుండా కొత్తవి సైతం నెలకొల్పాడు. దీంతో అతడిపై ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వైభవ్ ఇలాగే ఆడితే అతడు బాలీవుడ్, హాలీవుడ్ స్టార్ల కంటే ఎత్తుకు ఎదుగుతాడని అన్నారు. ఈ మేరకు రీసెంట్‌గా జాతీయ మీడియా ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. 'వైభవ్ ఆట చూసిన తర్వాత నేను ఈ మాట చెబుతున్నా, అతడు ఓ అద్భుతం! అతను ఇదే క్రమశిక్షణతో కొనసాగితే ప్రపంచంలోనే అత్యంత స్టార్‌డమ్ సంపాదిస్తాడు. ఏ హాలీవుడ్ లేదా బాలీవుడ్ స్టార్ కంటే అయినా వైభవ్ ఎంతో ఎత్తుకు ఎదుగుతాడు. ఈ ప్రపంచంలోని మెస్సీ కంటే కూడా అతను గొప్పవాడవుతాడు. అతని బ్యాటింగ్ శైలిని, ఆ కుర్రాడిలో ఉన్న డేరింగ్‌చూసిన తర్వాతే పూర్తి నమ్మకంతో నేను ఈ మాట చెబుతున్నాను. ఈ వయసులోనే అంతటి ఆత్మవిశ్వాసం ఉండడం నిజంగా ఓ మ్యాజిక్ !' అని లతిత్ మోదీ అన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ అనేది పూర్తిగా అభిమానుల సొంతం అని లలిత్ అన్నారు. అలాగే సూర్యవంశీ లాంటి అనేకమంది టాలెంటెడ్ ఆటగాళ్లు ఐపీఎల్‌తోనే ప్రపంచానికి పరిచయం అయ్యారని చెప్పారు. అంతర్జాతీయ క్రికెట్‌లో పాత విధానాలు, ఆలోచనా ధోరణిని మార్చేసిన ఘనత ఐపీఎల్‌కే దక్కుతుందని అన్నారు. 'ఐపీఎల్ ప్రారంభానికి ముందు టీమ్‌ఇండియా బెంచ్‌పై 20 మంది ఆటగాళ్లు ఉండేవారు. వాళ్లు 15 ఏళ్లపాటు అక్కడే కూర్చుండిపోయేవారు. కానీ ఈ రోజుల్లో ఐపీఎల్‌తో ఎందరో ప్రతిభావంతులు పుట్టుకొస్తున్నారు. వాళ్లు నేరుగా జట్టులో స్థానం దక్కించుకుంటున్నారు. ప్రస్తుతం మన దేశంలో అనేకమంది అత్యుత్తమ ప్రతిభ కలిగిన క్రికెటర్లు ఉన్నారు. అందుకే ఐపీఎల్‌లో మనకు ఫారిన్ ప్లేయర్ల అవసరం కూడా లేదు' అని లలిత్ పేర్కొన్నారు. గడిచిన 19ఏళ్లలో ఐపీఎల్‌కు ప్రజాదరణ ఏటా పెరుగుతోంది. వ్యూవర్‌షిప్, రేటింగ్స్ సీజన్- సీజన్‌కూ పెరుగుతూ వస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం కూడా కొత్త ఆటగాళ్లు రావడమే అని లలిత్ అన్నారు. 'నిస్సందేహంగా ఐపీఎల్ క్రికెట్ ఆటను మార్చేసింది. అందుకే ఈరోజు రేటింగ్స్ చూస్తున్నారు. ఆ రేటింగ్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయో నేను పట్టించుకోను. కానీ ప్రేక్షకులు ఇవాళ ఐపీఎల్ చూస్తున్నారంటే వాళ్లు సూర్యవంశీ కోసమో, విరాట్ కోహ్లీ కోసమో వస్తున్న వాళ్లే' అని వ్యాఖ్యానించారు.ఈ సిరీస్‌లో వైభవ్ పూర్తిగా డామినేషన్ ప్రదర్శించాడు. 16 మ్యాచ్‌ల్లో 48 యావరేజ్‌తో 776 పరుగులు బాదాడు. స్ట్రైక్ రేట్ 237.31గా నమోదు చేశాడు. 63 ఫోర్లు, 72 సిక్స్‌లు ఉన్నాయి. ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. రెండుసార్లు 90ంస్కోర్లలో ఔట్ అయ్యాడు. అయినప్పటికీ వైభవ్ ఈ సీజన్‌లో అనేక రికార్డులు బ్రేక్ చేశాడు. ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. దీంతో సహా మరో నాలుగు అవార్డులు కూడా అతడికే దక్కాయి.

# హర్మన్‌ప్రీత్ ఖాతాలో మరో వరల్డ్ రికార్డు

క్రికెట్ అంటేనే ఇండియా పేరు మార్మోగిపోతోంది. అది ఏ ఫార్మెట్ కాని.. రికార్డులు తిరగరాస్తున్నారు. భారత మెన్ క్రికెట్ జట్టుతో సమానంగా విమెన్ క్రికెట్ జట్టు కూడా పటిష్టంగానే ఉంది. ఇక భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ప్రపంచ రికార్డు సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన క్రీడాకారిణిగా హర్మన్‌ప్రీత్ కౌర్ సరికొత్త చరిత్ర లిఖించారు. ఇప్పటి వరకు న్యూజిలాండ్ క్రీడాకారిణి సుజీ బేట్స్ (367 మ్యాచ్‌లు) ఆడి టాప్ ప్లేసులో ఉండగా.. ఇంగ్లండ్‌లోని టాంటన్‌లో మంగళవారం జరిగిన మూడో టీ20 మ్యాచ్ తర్వాత హర్మన్‌ప్రీత్ కౌర్ కెరీర్‌లో 368వ అంతర్జాతీయ మ్యాచ్ పూర్తి చేసుకుంది. దీంతో న్యూజిలాండ్ ప్లేయర్ పేరుతో ఉన్న రికార్డును అధిగమించారు. ఈ జాబితాలో సుజీ బేట్స్ రెండో స్థానంలో ఉండగా ఆస్ట్రేలియాకు చెందిన ఎల్లీస్ పెర్రీ (357 మ్యాచ్‌లు) మూడో స్థానంలో కొనసాగుతున్నారు. 2009లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన 37 ఏళ్ల హర్మన్‌ప్రీత్ పంజాబ్‌కు చెందిన ఆల్‌రౌండర్. ప్రస్తుతం విమెన్ టీమిండియా జట్టు సారధిగా ఉంది. ఇప్పటివరకు 7 టెస్టులు, 164 వన్డేలు, 197 టీ20 మ్యాచ్‌లు ఆడారు. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను భారత్ 1-2 తేడాతో కోల్పోయినప్పటికీ నిర్ణయాత్మకమైన ఆఖరి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ హాఫ్ సెంచరీతో రాణించడం విశేషం. 2025లో భారత జట్టుకు తొలిసారిగా మహిళల ప్రపంచకప్ అందించిన కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ అరుదైన ఖ్యాతిని సొంతం చేసుకుంది. అంతే కాదు విమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్‌కు పలు టైటిళ్లు సాధించిపెట్టిన భారత మహిళల క్రికెట్ సారధిగా ఆమెకు మంచి గుర్తింపు ఉంది. ఇక ఆట పరంగా చూసుకుంటే కూడా కౌర్ బ్యాటింగ్, బౌలింగ్ తో పాటు కెప్టెన్సీని కూడా సమర్ధవంతంగా పోషిస్తూ ఆల్‌రౌండర్ ప్రతిభను చాటుకుంటోంది. హర్మన్‌ప్రీత్ కౌర్ అరుదైన ఘనత సాధించడంపై సహచర క్రీడాకారులు, జట్టు ప్రధాన కోచ్ అభినందనలు తెలిపారు. మహిళల క్రికెట్‌లో అంతర్జాతీయ మ్యాచ్‌ల సంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో ఆమె స్థిరత్వం, అంకితభావానికి ఈ రికార్డు నిదర్శనమని క్రీడా వర్గాలు ప్రశంసిస్తున్నాయి.



# రోహిత్, కోహ్లీ వన్డే సిరీస్ ఆడతారా..?

## ఫిట్‌నెస్‌పై కొనసాగుతున్న సస్పెన్స్



అఫ్ఘానిస్థాన్‌తో జూన్ 13 నుంచి ప్రారంభం కానున్న 3 వన్డేల సిరీస్‌లో భారత స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడతారా లేదా అనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. గాయాల కారణంగా వీరిద్దరూ దూరమవుతున్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై భారత అసిస్టెంట్ కోచ్ టెన్ దస్కటే స్పందించారు. ఫిట్‌నెస్ ప్రోటోకాల్స్ అందరికీ ఒకేలా ఉంటాయని, వైద్య బృందం నివేదిక ఆధారంగా త్వరలోనే అధికారిక నిర్ణయం ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు. టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ .. ప్రస్తుతం టెస్ట్, టీ20లకు గుడ్‌బై చెప్పి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జరిగే ప్రపంచకప్‌లో ఆడటమే లక్ష్యంగా వీరిద్దరూ అడుగులు వేస్తున్నారు. ఇక స్వదేశంలో జూన్ 13 నుంచి అఫ్ఘానిస్థాన్‌తో భారత్ వన్డే సిరీస్‌లో ఆడనుంది. మొత్తంగా మూడు వన్డే మ్యాచ్‌లు ఈ సిరీస్‌లో జరుగుతాయి. ఇందుకోసం ఎంపిక చేసిన జట్టులో చోటు దక్కించుకున్నప్పటికీ రోహిత్, కోహ్లీలు ఈ సిరీస్‌లో ఆడేది అనుమానంగా మారింది.ధర్మశాల వేదికగా తొలి వన్డే జరగనుంది. శుభమన్ గిల్ నాయకత్వంలో భారత జట్టు ఈ సిరీస్‌లో తలపడనుంది. అయితే గాయాల కారణంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. వన్డే సిరీస్‌కు దూరమవుతారనే ప్రచారం జరుగుతోంది. దీనిపై రకరకాల వార్తలు వస్తున్నాయి. రోహిత్ దూరమయ్యాడని.. కోహ్లీ ఆడతాడా లేదా అనేది తేలాల్సి ఉందని సోషల్ మీడియాలో నెటిజన్లు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో భారత అసిస్టెంట్ కోచ్ టెన్ దస్కటే ఈ విషయంపై అప్‌డేట్ ఇచ్చాడు. "బయట ఎలాంటి చర్చ జరిగినా అనవసరం. అధికారికంగా మేం త్వరలోనే సమాచారం ఇస్తాం. విరాట్ కోహ్లీ లేదా రోహిత్ శర్మ వంటి పెద్ద ఆటగాళ్లు సిరీస్‌లో ఆడకపోవడం బిగ్ న్యూస్ అవుతుందని తెలుసు. ఫిట్‌నెస్‌కు సంబంధించి ప్రోటోకాల్స్ అందరికీ ఒకేలా ఉంటాయి. సిరీస్ ప్రారంభానికి ఇంకొంత సమయం ఉంది. ఆలోగా మేం నిర్ణయం తీసుకుంటాం. ఫిట్‌గా ఉంటే తుది జట్టులో ఉంటారు. లేకపోతే అందుకు తగినట్టుగా మార్పులు చేసుకుంటాం. వైద్య బృందం నిర్ణయం తర్వాత.. ఆయా ఆటగాళ్ల పరిస్థితిపై అధికారికంగా స్పందిస్తాం" అని టెన్ దస్కటే చెప్పాడు. వన్డే సిరీస్ కోసం భారత జట్టు..శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గూర్నూర్ బ్రార్, హర్ష్ దూబె.

# ధోనీ లేని లోటు స్పష్టంగా తెలిసింది



ఐపీఎల్ 2026 సీజన్ లో మోస్ట్ పాపులర్ ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్ కు తీవ్ర నిరాశే మిగిలింది. పాయింట్ల టేబుల్ లో ఎనిమిదో ప్లేస్ కే పరిమితమై ప్లే ఆఫ్స్ రేస్ నుంచి తప్పుకుంది. టోర్నమెంట్ లో సంజూ శాంసన్ లాంటి ప్లేయర్స్ సాలిడ్ పర్ఫార్మెన్స్ తో ఆశలు రేపినా, ఓవరాల్ గా 14 మ్యాచుల్లో 12 పాయింట్లు మాత్రమే సాధించగలిగింది. ఈ దారుణమైన ఫెయిల్యూర్ పై సీఎస్కే మాజీ ప్లేయర్ రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ లో సీరియస్ గా స్పందించాడు. సంజూ శాంసన్, అకీల్ హొసేన్, అన్షుల్ కాంబోజ్ ఎఫర్ట్స్ ను మెచ్చుకుంటూనే, మేనేజ్‌మెంట్ వేలం స్ట్రాటజీలను కంప్లీట్ గా మార్చాలని సూచించాడు. కోట్ల రూపాయలు పెట్టి తప్పుడు ప్లేయర్లను కొనడం వల్లే టీమ్ కాంబినేషన్ దెబ్బతిందని అశ్విన్ విశ్లేషించాడు. వేలం వ్యూహాలను పూర్తిగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పాడు. ఫైనల్ చేరిన రెండు టీమ్స్ వెంకటేష్ అయ్యర్, జేసన్ హోల్డర్ లను కేవలం రూ. 7 కోట్లకే దక్కించుకుని సక్సెస్ అయ్యాయని గుర్తు చేశాడు. ఒక్కొక్కరికి రూ. 14 కోట్లు చొప్పున భారీగా ఖర్చు పెట్టే కంటే, ఇలాంటి ఇద్దరు ప్లేయర్లను తీసుకుంటే యూత్, ఎక్స్ పీరియన్స్ పర్ఫెక్ట్ గా కుదిరేదని అభిప్రాయపడ్డాడు. సీఎస్కే ప్లేయర్స్ ఒక టీమ్ లాగా కలవలేకపోయారని, వారికి సరైన రోల్ క్లారిటీ లేకపోవడం మైనస్ అయిందని స్పష్టం చేశాడు. ఇతర టీమ్స్ కు సీజన్ స్టార్ట్ అవ్వడానికి ముందే ఇంజూరీలు అయితే, సీఎస్కే కి మాత్రం మ్యాచ్ లు మొదలయ్యాక ప్లేయర్స్ గాయపడ్డారని అశ్విన్ గుర్తు చేశాడు. ఎంత ట్రై చేసినా ఆ ఇంజూరీల ప్రెజర్ నుంచి టీమ్ కోలుకోలేకపోయిందని అన్నాడు. అలాగే మ్యాచ్ లలో ప్లేయర్ల ఇన్సర్షన్ పాయింట్లు కూడా తప్పుగా ఇచ్చారని విమర్శించాడు. డెవాల్డ్ బ్రెవిస్, శివమ్ దూబే లాంటి వాళ్లను ఫినిషర్లుగా వాడటం చూస్తే టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయాలు ఎంత ఏకపక్షంగా ఉన్నాయో అర్థమవుతోందని ఎండగట్టాడు. ఈ లోపాల వల్లే క్వాలిఫై అవ్వడం ఇంపాజిబుల్ గా మారిందని స్పష్టం చేశాడు. మరో వైపు సీఎస్కే హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేశాడు. 44 ఏళ్ల లెజెండ్ ఎంఎస్ ధోనీ గాయాల వల్ల ఈ ఐపీఎల్ 2026 సీజన్ లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయాడు. అయినప్పటికీ టీమ్ పై అతడి ఇన్ ఫ్లుయెన్స్ చాలా ఎక్కువగా ఉందని కోచ్ చెప్పాడు. గ్రౌండ్ లో ఆడకపోయినా డ్రెస్సింగ్ రూమ్ లో ఉంటూ యంగ్ ప్లేయర్లకు గైడెన్స్ ఇవ్వడంలో, టీమ్ లో కంటిన్యూటీని మెయింటైన్ చేయడంలో ధోనీ కీలక పాత్ర పోషించాడని కొనియాడాడు. అతడి ప్రెజెన్స్ ఈ ఏడాది టీమ్‌కు ఎంతో ఇంపార్టెంట్‌గా నిలిచిందని స్పష్టం చేశాడు.

# రిటైర్మెంట్ ప్రకటించిన కోన శ్రీకర్ భరత్



భారత వికెట్ కీపర్, తెలుగు తేజం కోన శ్రీకర్ భరత్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా గురువారం వెల్లడించాడు. గర్వంతో, కృతజజతా భావంతో ఆటకు వీడ్కోలు పలుకుతున్నట్లు తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. దేశం కోసం ఆడటం తన జీవితంలో లభించిన గొప్ప గౌరవమని తెలిపాడు. 'ఎంతో గర్వంతో, కృతజ్ఞతాభావంతో నేను అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నాను. దేశం తరపున ఆడటం జీవితంలో నాకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. నా ఈ ప్రయాణంలో ఎంతో పట్టుదల, బలం అవసరమయ్యాయి. కానీ టెస్ట్ క్రికెట్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నా. నా కెరీర్‌కు అండగా నిలిచిన బీసీసీఐ, కోచ్‌లు, మేనేజర్లందరికీ నా ధన్యవాదాలు. అత్యున్నత స్థాయిలో ఆడటానికి గొప్ప వాతావరణాన్ని సృష్టించి, నాకు నిరంతరం మద్దతుగా నిలిచినందుకు మీ అందరికీ స్పెషల్ థ్యాంక్స్. నా సహచర ఆటగాళ్లందరికీ బిగ్ థ్యాంక్స్. మనమందరం కలిసి పంచుకున్న క్షణాలు, సాధించిన విజయాలు నా కెరీర్‌లో ఎంతో సహాయపడ్డాయి. మీరందరూ లేకపోతే నా కలను నిజం చేసుకోవడం, ఇన్నేళ్లపాటు ఈ ఆటను ఆడటం నాకు సాధ్యమయ్యేది కాదు. నా ప్రతిభను నిరూపించుకోవడానికి, గుర్తింపు తెచ్చుకోవడానికి నాకు అవకాశం కల్పించిన నా ఐపీఎల్ అరంగేట్ర కెప్టెన్ విరాట్ కోహ్లీ, టెస్ట్ కెప్టెన్ రోహిత్ శర్మ, నా టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ సార్‌కి ధన్యవాదాలు. భారత్-ఏ జట్టు నుంచి టీమిండియా వరకు ఆయన అందించిన గైడెన్స్ ఎప్పటికీ మరవలేనిది. మీ మద్దతుతోనే నేను భారత టెస్ట్ క్రికెటర్‌ను కాగలిగాను. యువ ఆటగాళ్లకు నా సలహా ఏంటంటే.. పెద్ద కలలు కనండి. వాటిని సాధించడానికి నిరంతరం కష్టపడండి. పట్టుదల, క్రమశిక్షణ, కష్టపడే తత్వం, దృఢ సంకల్పం ఉంటే కలలు ఖచ్చితంగా సాకరమవుతాయి. బీసీసీఐ, టెస్ట్ క్రికెట్‌తో నా ప్రయాణం ముగిసి ఉండవచ్చు. కానీ ఈ ఆటతో నా ప్రయాణం కొనసాగుతూనే ఉంటుంది. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రాణించాలని కలలు కనే తదుపరి తరానికి మార్గదర్శకత్వం. మెంటారింగ్, కోచింగ్ ఇవ్వడం ద్వారా నా వంతుగా క్రికెట్‌కు సేవ చేస్తూనే ఉంటాను.'అని కేఎస్ భరత్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌కు చెందిన 32 ఏళ్ల భరత్ తన కెరీర్‌లో 7 టెస్టులు, 10 ఐపీఎల్ మ్యాచులు ఆడాడు. ఐపీఎల్ 2024 ఛాంపియన్‌గా నిలిచిన కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. రంజీ ట్రోఫీ చరిత్రలోనే వికెట్ కీపర్-బ్యాటర్‌గా ట్రిపుల్ సెంచరీ (308 పరుగులు) చేసిన తొలి ఆటగాడిగా రికార్డ్ సాధించాడు. 2014-15 సీజన్‌లో గోవాపై ఈ రికార్డు స్కోరు నమోదు చేశాడు. ఐపీఎల్ 2021 సీజన్‌లో ఆర్‌సీబీ తరపున ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో ఆఖరి బంతికి సిక్స్ కొట్టి మ్యాచ్ గెలిపించడం అతని కెరీర్‌కే హైలైట్.



# సూర్యకుమార్ యాదవ్‌పై వేటు..

పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై భారత సెలెక్టర్లు వేటు వేసినట్లు తెలుస్తోంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 గెలిచినా అతన్ని కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించేందుకు అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. గతేడాదిగా సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. దాంతోనే జట్టు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుందని ఓ అధికారి మీడియాకు తెలిపారు. అప్‌కమింగ్ సిరీస్‌ల్లోనూ అతనికి చోటు దక్కే అవకాశం లేదని స్పష్టం చేశారు. 'సూర్యకుమార్ యాదవ్‌ను టీ20 కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించాలని బీసీసీఐ నిర్ణయించింది. అతని స్థానంలో శ్రేయస్ అయ్యర్ సారథ్య బాధ్యతలు చేపడుతాడు. ఐర్లాండ్, ఇంగ్లండ్తో జరిగే టీ20 సిరీస్‌ల్లో టీమిండియాను శ్రేయస్ అయ్యర్ నడిపిస్తాడు. గతంలో సూర్యకుమార్ యాదవ్ ఆడిన నాలుగో నంబర్ స్థానంలో శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్‌కు దిగుతాడు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ప్రశాంత్ నీల్ కి జూ..ఎన్టీఆర్ గ్రీటింగ్స్



ఇండియన్ సినిమా రేంజ్‌ను మార్చిన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పుట్టినరోజు సందర్భంగా అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ నీల్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని, అలాగే వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే 'డ్రాగన్' (ఐతీఖుస్త్రశీఅ)ను గుర్తుచేస్తూ ఎన్టీఆర్ పెట్టిన ఒక క్రేజీ పోస్ట్ ఇప్పుడు నెట్టింట విపరీతంగా వైరల్‌గా మారింది. ఈ ట్వీట్‌లో ఎన్టీఆర్ స్పందిస్తూ.. "పుట్టినరోజు శుభాకాంక్షలు డైరెక్టర్ గారూ.. మీరు చెప్పే కథలంత గొప్పగా ఈ ఏడాది మీకు సాగాలని కోరుకుంటున్నాను. మన కాంబినేషన్‌లో రాబోయే ప్రాజెక్ట్ కోసం, మన భవిష్యత్తు ప్రయాణం కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను ప్రశాంత్" అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ప్రశాంత్ నీల్‌ను ఉద్దేశించి ఎన్టీఆర్ కన్నడ పదం 'అవరే' (అంటే తెలుగులో గారూ అని అర్థం) అని సంబోధించడం ఇటు తెలుగు, అటు కన్నడ భాషల అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ ఇండస్ట్రీ హిట్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన ప్రశాంత్ నీల్, గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రాబోయే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్' పై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రం జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. థియేటర్లలో సరికొత్త రికార్డులను సృష్టించేందుకు సిద్ధమవుతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ అప్‌డేట్ ఎన్టీఆర్ అభిమానుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.

# 'పెద్ది' మేనియా

## 'బుక్ మై షో'లో గంటకు 40వేల టికెట్స్ బుక్




ప్రస్తుతం సోషల్ మీడియాలో 'పెద్ది' మేనియా కనిపిస్తోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వాటిని అందుకొని హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన విషయం తెలిసిందే. రిలీజ్‌కు ముందు నుంచే టికెట్ బుకింగ్స్‌లో జోరు చూపిన చిత్రం విడుదల అనంతరం కూడా అదే కొనసాగిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో'లో 'పెద్ది'కు గంటకు 40వేల టికెట్స్ బుక్ అవుతున్నాయి. 2023లో బుక్‌మై షో ప్రవేశపెట్టిన 'అవర్లీ ట్రెండింగ్' ఫీచర్ తర్వాత.. ఈ 40 వేల మార్క్‌ను దాటిన చిత్రాల జాబితాలో ఇప్పటివరకు మూడు సినిమాలు మాత్రమే ఉన్నాయి. కల్కి 2898 ఏడీ, సలార్, పుష్ప తర్వాత స్థానంలో 'పెద్ది' నిలిచింది. మొదటిరోజే ఈ మార్క్‌ను చేరుకొని రికార్డు సృష్టించింది. కర్ణాటకలో జరిగిన ప్రీమియర్ షోల ద్వారా 'పెద్ది' భారీ వసూళ్లను సాధించి, టాలీవుడ్‌లోని పలు అగ్రహీరోల చిత్రాల రికార్డులను తిరగరాసింది. ప్రీమియర్స్‌లో రూ.3.2 కోట్లు వసూలు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. దీంతో అక్కడ ప్రీమియర్ కలెక్షన్స్ సాధించిన మొదటి తెలుగు సినిమాగా నిలిచింది. గతంలో విడుదలైన 'ఓజీ' (రూ.2.72 కోట్లు), 'రాజా సాబ్' (రూ.2.61 కోట్లు), పుష్ప 2 (రూ.2.55 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్‌గా నిలిచాయి. ముఖ్యంగా 'చికిరి చికిరి' పాట విడుదలైన రెండు వారాలకే 10 కోట్లకు పైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే, ఈ పాట లిరిక్స్‌లో 'సరుకూ సామాన్లు' అనే పదంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో టీమ్ ఈ పదాన్ని మార్చినట్లు తెలుస్తోంది. థియేటర్‌లలో దీనికి బదులుగా 'సొగసు సింగారం' అని చేర్చారని నెటిజన్లు పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ స్పోర్ట్స్ డ్రామాకు ఏఆర్ రెహమాన్ సంగీతం హైలైట్‌గా నిలిచింది

# చరణ్ తప్ప ఎవరు న్యాయం చేయలేరేమో



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన పాన్ ఇండియా మూవీ పెద్ది థియేటర్స్ లో సందడి చేస్తోంది. రిలీజ్ కు ముందు వరకు సినిమా కథ, బుచ్చిబాబు సనా దర్శకత్వం, స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ వంటి విషయాలపై చర్చ జరిగినా.. సినిమా చూసిన తర్వాత ఎక్కువ మంది మాట్లాడుకుంటున్న విషయం మాత్రం రామ్ చరణ్ నటన గురించే. పెద్దిలో రామ్ చరణ్ కేవలం హీరోగా కనిపించలేదు.. పాత్రలో జీవించేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సినిమా మొత్తం ఆయన తన పాత్రలో పూర్తిగా ఒదిగిపోయిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా సినిమాలోని పాత్ర కోసం ఆయన మేకోవర్, బాడీ లాంగ్వేజ్ పై పెద్ద ఎత్తున ప్రశంసలు వస్తున్నాయి. చరణ్ మల్టీపుల్ యాంగిల్స్ లో కనిపించారని ప్రేక్షకులు చెబుతున్నారు.

కూలీగా కనిపించే సన్నివేశాల నుంచి స్పోర్ట్స్ ప్లేయర్ రోల్ వరకు ఆయన చూపించిన వేరియేషన్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచిందనే అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా కుస్తీ బ్యాక్ డ్రాప్ లో వచ్చే సీన్స్ కోసం ఆయన హార్డ్ వర్క్ స్క్రీన్ పై క్లియర్ గా కనిపిస్తోందని అంటున్నారు. నిజానికి స్పోర్ట్స్ డ్రామాల్లో బాడీ చేంజ్ కు ఎంతో ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆ విషయంలో రామ్ చరణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం లుక్ మార్చుకోవడమే కాకుండా, పాత్రకు అవసరమైన ఎక్స్ప్రెషన్స్, వాకింగ్ స్టైల్, మాట్లాడే తీరు వంటి అంశాల్లోనూ భిన్నంగా కనిపించారని ప్రేక్షకులు పేర్కొంటున్నారు. అందుకే ఆ రోల్ నుమరో హీరో చేస్తే ఇదే ఎఫెక్ట్ వచ్చేదా అనే చర్చ సాగుతోంది. ఎమోషనల్ సీన్స్ లో చరణ్ యాక్టింగ్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. యాక్షన్, స్పోర్ట్స్ సీన్స్ లో తన పవర్ ను చూపించిన ఆయన.. ఎమోషనల్ సీన్స్ లోనూ బాధను నేచురల్ గా వ్యక్తపరిచారట.

ముఖ్యంగా క్లైమాక్స్ లో ఆయన యాక్టింగ్ ప్రేక్షకులను ఫిదా చేస్తోంది. కమర్షియల్ హీరోగా ఇప్పటికే మంచి గుర్తింపు ఉన్న రామ్ చరణ్.. ఇలాంటి కథను నమ్మి చేయడం గ్రేట్ అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మాస్ ఎలిమెంట్స్ కు మాత్రమే పరిమితం కాకుండా, రోల్ కు ఇంపార్టెన్స్ ఉన్న కథను ఎంచుకోవడం ఆయన కెరీర్ లో కీలక నిర్ణయంగా మారవచ్చని సినీ ఎక్స్పర్ట్స్ భావిస్తున్నారు. అలా పెద్దిని చాలామంది చరణ్ వన్ మ్యాన్ షోగా చెబుతున్నారు. డ్యాన్సులు, యాక్షన్ సీన్స్, స్పోర్ట్స్ ఎపిసోడ్స్, ఎమోషనల్ మూమెంట్స్.. ఇలా ప్రతి విషయంలో కూడా ఆయన తన ముద్ర వేసినట్లు ప్రేక్షకుల రెస్పాన్స్ చెబుతోంది.

# దురంధర్ సరికొత్త రికార్డులు

## మూవీ విజయంపై అంబానీ హర్షం





బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా జియో స్టూడియోస్ నిర్మించిన 'ధురంధర్' ఫ్రాంచైజీ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం సాధించిన అసాధారణ విజయంపై రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ హర్షం వ్యక్తంచేశారు. జియో స్టూడియోస్ సాధించిన విజయాలను అభినందిస్తూ లేఖ రాశారు. 2024లో 'స్త్రీ 2', 2025లో 'ధురంధర్', 2026లో 'ధురంధర్: ది రివెంజ్' చిత్రాలతో జియో స్టూడియోస్ వరుసగా మూడేళ్లపాటు అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలను అందించి ఒక అరుదైన మైలురాయిని అందుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జియో స్టూడియోస్ విడుదల చేసిన స్పై యాక్షన్ థ్రిల్లర్స్ 'ధురంధర్', 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ కలెక్షన్లలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణలో సరికొత్త బెంచ్‌మార్క్‌లను క్రియేట్ చేశాయి' అని లేఖలో పేర్కొన్నారు. ఈ సిరీస్‌లో వచ్చిన మొదటి భాగం, భారతీయ సినిమా చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచి సరికొత్త రికార్డు సృష్టించిందని ముకేశ్ అంబానీ తెలిపారు. థియేటర్లలో 15 వారాల పాటు హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించాయన్నారు. ఆ తర్వాత భారీ అంచనాల మధ్య విడుదలైన రెండో భాగం.. మొదటి సినిమా నెలకొల్పిన రికార్డులన్నింటినీ బద్దలు కొట్టిందని తెలిపారు. ఇది తిరుగులేని విజయమని వ్యాఖ్యానించారు. ఈ సినిమాలు రూ.3000 కోట్లకు పైగా వసూళ్లు సాధించి.. మొత్తం దేశ థియేట్రికల్ ఆదాయంలో 40శాతం వాటాను దక్కించుకున్నాయని ప్రశంసించారు.

----



# 10 రోజుల్లో 4 షూట్స్..

## కాజల్ అగర్వాల్ గ్లామర్ కు ఫాన్స్ ఫిదా!

చందమామ కాజల్ అగర్వాల్ సోషల్ మీడియాలో ఒక్కసారిగా స్పీడ్ పెంచేసింది. గత వారం పది రోజుల్లోనే బ్యాక్ టు బ్యాక్ నాలుగు గ్లామరస్ ఫోటోషూట్స్ షేర్ చేసి ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. తన నడుము వంపులతో, హాట్ లుక్స్‌తో పిచ్చెక్కిస్తూ తనకున్న 26 మిలియన్ల ఫాలోవర్స్‌కు ఫుల్ విజువల్ ట్రీట్ ఇస్తోంది. కాజల్‌లో ఈ రేంజ్ గ్లామర్ డోస్ చూసిన నెటిజన్లు ఒక్కసారిగా ఫిదా అయిపోతున్నారు. జూన్‌లో 41వ వసంతంలోకి అడుగుపెడుతున్నా, ఈమె అందం ఏమాత్రం తగ్గలేదంటూ ఫ్యాన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ అగర్వాల్ ఈ మధ్యకాలంలో వరుసగా ఫోటోషూట్లు వదలడం వెనుక ఒక స్ట్రాటజీ ఉందనే టాక్ ఇండస్ట్రీలో గట్టిగా వినిపిస్తోంది. ఇక తాను గ్లామర్ రోల్స్ చేయడానికి ఇప్పటికీ రెడీగానే ఉన్నాననే హింట్ ఆమె మేకర్స్‌కు ఇస్తున్నట్లు అర్థమవుతోంది. ఇక సీనియర్ స్టార్ హీరోల సరసన నటించడానికి తను పర్ఫెక్ట్ ఛాయిస్ అని నిరూపించుకోవడానికే చందమామ ఈ రేంజ్ స్పైసీ లుక్స్‌తో రెచ్చిపోతోందని ఫిలింనగర్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది.నిజానికి 2016లోనే కాజల్ కెరీర్ టాలీవుడ్‌లో కాస్త నెమ్మదించింది. ఆ సమయంలో 'జనతా గ్యారేజ్'లో ఐటమ్ సాంగ్, 'బ్రహ్మోత్సవం'లో చిన్న రోల్స్ చేసింది. కానీ, పవన్ కల్యాణ్ 'సర్దార్ గబ్బర్ సింగ్' ఆమెకు బ్రేక్ ఇవ్వగా.. ఆ తర్వాత చిరంజీవి రీఎంట్రీ మూవీ 'ఖైదీ నెంబర్ 150'లో హీరోయిన్ కొరత వల్ల కాజల్‌కు మంచి ఛాన్స్ దక్కింది. ఇక ఆ తర్వాత కొన్ని సినిమాలు చేసినప్పటికీ, స్టార్ హీరోల ప్రాజెక్టులు మాత్రం ఆమెకు పెద్దగా దక్కలేదు. ప్రస్తుతం షాప్ ఓపెనింగ్స్, బ్రాండ్ ప్రమోషన్స్‌తోనే ఆమె ఎక్కువగా బిజీగా ఉంటోంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613